# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

***A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.***



రాబోయే కార్యక్రమములు 4 వ పేజీలో చూడండి.


TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST ~~DRIVE~~ AV.
MORRISTOWN, N.J. 07960



BULK RATE
U.S.POSTAGE
PAID
PERMIT #55
SOMERSET,NJ


TO:

May 1985

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

సంపుటి 2: మే 1985 సంచిక: 5



## The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718)232-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.


## మా మాట:

ఉగాది కార్యక్రమము బాగుందని పలువురూ ప్రశంసించారు. అంశాలు ఎక్కువయ్యాయని కూడా అన్నారు. ఆరునెలలయిన తరువాత మళ్ళీ కార్యక్రమం మన సమితి ప్రదర్శిస్తున్నందువల్ల, ఎక్కువ మంది పిల్లల ఉత్సాహాన్ని అడ్డగించ కూడదనే ఆశయంతో అంశాలు ఎక్కువయ్యాయి. అతిథుల ఉద్దేశముల ననుసరించి ముందు ముందు యిలా కాకూడదనే అనుకుని కార్యక్రమములను రక్తి కట్టించేందుకు ప్రయత్నిస్తాం. ఆరోజున సుమారు 25 మంది యువజనులు పాల్గొనడం ఆనందమైన విషయం. భవిష్యత్తులో మన సంస్కృతీ విశేషములను వ్యాపింప చేయు గలవారు వీరేగా. ఈ సంవత్సరములో జరుగబోయే సాంస్కృతిక సభల విశేషములను నాలుగవ పేజీలో చూడండి. జూలై 5,6,7 న లాస్ Angeles లో జరుగబోయే ఐదవ తానా సాంస్కృతిక కార్యక్రమములలో మన సమితి తరఫున కూడా కొందరు పాల్గొంటున్నారు. వచ్చే సంచికలో ఈ విషయములను తెలుపుతాం.

జూలై 7న మన సమితి ఆధ్వర్యంలో ప్రదర్శించబడే కుమారి శోభానాయుడు బృందం చే ఛండాలిక నృత్యనాటకమును మీరందరూ వీక్షించి జయప్రదం గావించగలరనే ఆశిస్తున్నాము. మీ అభిప్రాయములను మాకు తెలుపండి. మన సమితి తరఫున నిర్వహించ బడుతున్న కథలపోటీలను పలువురు ప్రశంసించారు. త్వరలోనే కార్టూన్ల పోటీని కూడా నిర్వహించడానికి ప్రయత్నములు జరుగుతున్నాయి. ఐదవ తానా సమ్మేళనము లో మీరందరూ పాల్గొనగలరని కోరుతున్నాము. తెలుగు జ్యోతికి రచనలు పంపించండి. TYA సంఘము వారు MAIL BALLOTS ద్వారా ELECTIONS నిర్వహిస్తున్నారు. వారి సహాయ సహకారములు నందచేయండి.

— సెలవు,

జొన్నాడ రామకృష్ణ

— (కిడాంబి రఘునాథ్)

## విషయసూచిక ...... CONTENTS


మా మాట ........ 2
APPLICATION FORM ........ 3
క్రోధన ఉగాది సమీక్ష శ్రీ రామమోహన్ ఉమ్మనమంచి ........ 4
రాబోవు సభలు, వార్తలు ........ 4
పాము, చీమలు (కథ) ... శ్రీ బి. శ్రీరామ్‌రెడ్డి ........ 5
TELUGU JYOTHI 20 QUESTIONS ..... K.V. RAO ........ 7
INTERESTING FACTS ........ K.V. RAO ........ 7
అమెరికాయిల్లాలి ముచ్చట్లు ........ కిరణ్మయి ........ 8
INDIA ........ MISS JYOTSNA RAO SOMAYAJULA ... 8
MATCHSTICK PUZZLES ........ K.U.R ........ 9
DIVINE ACTS OF KRISHNA ........ 10
కృష్ణ లీలలు ........ శ్రీమతి ఉప్పులూరి అన్నపూర్ణమ్మ ........ 11
PROBLEM OF THE MONTH ........ 12
ALL ABOUT MATURITY ........ 12
మధ్య వీధి మందారం (కథ) ........ 13
సరదా జ్యోతి ........ 13
టి షెన్ (కథ) ........ ఓ.ఆర్.కే. రావు ........ 14
గోదావరీ సంగమం (గేయం) ... విశ్వనాథ ........ 15
KNOW THY ROOTS ........ 16
మా ఇండియా ప్రయాణం ... శ్రీ భావరాజు పరబ్రహ్మమూర్తి ........ 17
నీతి శాస్త్రము (శ్లోకం) ........ 17
త్యాగరాజు సంకీర్తనం (అర్థవివరణ) .. కొరెపల్లి సత్యరామప్రసాద్ ........ 18
మందార మకరందాలు (పద్యాలు) ........ సినారె ........ 18
ఓ కప్పు కాఫీ (స్కెచ్) ........ శ్రీ హర్ష ........ 19
దేశాభిమానం (గేయం) ... కె. వెంకట శివయ్య ........ 19
రాష్ట్రము క్కి (గేయం) ..... 'మో' ........ 19
సన్మతి ... ప్రొఫెసర్ వేమూరి వెంకటరామనాథం ........ 21
'ఆసతోమా' ........ శ్రీమతి ఉప్పులూరి అన్నపూర్ణమ్మ ........ 21
తీరప్పలు ద్రీ కాలు (కథ) ... పాలగుమ్మి పద్మరాజు ........ 22
పందెం .. స్కెచ్ .. అంగర వెంకట శివప్రసాదరావు ........ 22
జాతీయ భద్రతా చట్టం (గేయం) ..... జ్యోత్స్న ........ 23
సినిమా జ్యోతి ........ 26
తెలుగు కళాసమితి కథల పోటీ ఫలితాలు ........ 28
ఇంకా కార్టూనులు, జోకులు ... ఎన్నెన్నో ........


అట్టమీది బొమ్మ:
'TRANQUILITY' } - BY SRI KRISHNA VEMURI
'ప్రశాంతత' } - శ్రీ కృష్ణ వేమూరి.

BENEFITS TO MEMBERS OF TELUGU FINE ARTS SOCIETY

1. Receive our literary magazine"TELUGU JYOTI every month, which contains: stories, cartoons, 20 interesting questions and answers, literary articles, poems and sonnets, important news about our mother land,description of mythological characters and stories, articles and essays depicting our cultural heritage especially directed towards the youth, art drawings, announcements about important events and many more.
2. Chance to participate in cultural events arranged by the society.
3. Annual membership directory to know about your friends and develop new acquaintances.
4. Opportunity to improve your telugu diction and teach to your offspring.
5. A forum to express your views and ideas for your betterment and that of your kin.
6. A medium to herald your achievements and those of your family.
7. A place to develop your artistic talents
8. Free advertisemnts/ announcements of important events in your life.
9. A means to foster friendship among your brothern and make them feel at home and wanted.

PLEASE JOIN AND SEE AND FEEL FOR YOURSELF THE ADVANTAGES UNIQUE TO YOU

# The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________

LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________

LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

______________ ______________

______________ ______________

ADDRESS: ______________________

NO./STREET/APT.NO.

______________________

CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ______________ ______________

MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $15/YR.

( ) SINGLE $10/YR. ( ) STUDENT $5/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS, c/o Dr. Muralikrishna Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

మన సంస్కృతి రక్షణకు, భావితరములలో వ్యాపింప చేయుటకు, తెలుగు కళాసమితి పాటు పడుతున్నది!!!

## క్రోధన ఉగాది వేడుకల ముఖ్యాంశాలు — శ్రీ రామ్మోహన్ అమ్మనమంచి, కార్యదర్శి.

క్రోధన సంవత్సరాది సందర్భముగా మన తెలుగు కళా సమితి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రజ్ఞులు పద్మశ్రీ ఎలవర్తి నాయుడమ్మ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అధ్యక్షులు డా. జొన్నాడ రామకృష్ణ గారి స్వాగత పలుకులనంతరం శ్రీమతి ప్రభ రఘునాథ్ గారు ఆ నాటి కార్యక్రమాన్ని భారతీయ సాంప్రదాయానికి అనుగుణంగా శ్రావ్యమైన ప్రార్థనాగీతంతో ప్రారంభము చేయగా, శ్రీమతి చలికొండ విజయ MC గా కార్యక్రమాన్ని పరిచయం చేశారు. అనంతరం శ్రీమతి అంబా గారు వాద్యసంగీతములో 'పంచవీణ' అనే సరిక్రొత్త మలుపును సృష్టించి, సరియైన కళాకారులను గుర్తించి, వారిలో గుప్తముగా దాగివున్న కళను వెలికి తెచ్చి, వారిని ఉత్తేజపరచి, ప్రేక్షకుల మనోవికాసానికి దోహదం చేశారు. ఆమె కల్పనకు సజీవరూపము కల్పించినవారు కుమారిలు లక్ష్మీ శరణ్యా రావు, శ్రీవిద్య నాగరాజన్, అరుణా సుబ్రహ్మణ్యాన్, లీలా రామనాథం, మరియు శ్రీమతి రాజమ్ వెంకట్రామన్. వీరి వీణావాద్యానికి చి॥ దిలీప్ నంబియార్ మృదంగ వాద్యము సమకూర్చగా శ్రీమతి ప్రభ రఘునాథ్, కుమారి కళ్యాణి మోహన్ తంబూర్‌పై సహకరించారు.

భారతదేశాన్ని వదిలి ఎంతో దూరం వచ్చినా భారతీయ నాట్యకళాభిమానులై, కుమారిలు పద్మ జొన్నాడ, వాసవి కొండిశెట్టి, ప్రతిభ పోతర్లంక, విజయ పోతర్లంక, రాధికా కూనమనేని, వెంకటలక్ష్మి కూచిపూడి, రాధిక కూచిపూడి, శాంతి యర్లగడ్డ, దేవసేన వల్లభనేని మరియు చి॥ కృష్ణకుమార్ ఓట్లు ఖండ నృత్య ప్రదర్శనలు గావించి ప్రేక్షకులను ఆనందపరవశులను చేశారు.

ఎన్నో దిగంతాలకు వెళ్ళినా ఇంకా ఇంకా అంతం తెలియని లోతులు చూపించే సంగీతకళ తరతరాలకు రూపుమాయదని చిరంజీవులు అనూప్ కౌతా, సతీష్ కౌతా మరొకసారి ఋజువు చేయగా, మృదంగ వాదనలో ఎంతో ఆసక్తి చూపిన చి॥ సపన్ పోతేపల్లి ప్రేక్షకుల ఆశీస్సులనందుకొన్నారు.

పాశ్చాత్యదేశములో పుట్టి పెరిగి, తెలుగు సాంస్కృతిక కార్యక్రమములలో ఎంతో ఉత్సాహం చూపించే మన సమితి యువసభ్యులు తామే రచించి, నటించి, దర్శకత్వము వహించి "Veena on the Roof" అనే నాటకను ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్నవారు: పరిచయం: కుమారి శ్రీవిద్యా ఉమాశంకర్, దర్శకత్వం: కుమారి మాధవి ముండూరు, రచన: చి॥ హరి బెజవాడ, నటీనటులు, కుమారిలు సుమన రావు, లక్ష్మీ రావు, కళ్యాణి మోహన్, ఉష రఘునాథ్, ప్రతిభ పోతర్లంక, రాణి బండారు, కమల ముత్తా, చిరంజీవులు: మధు జొన్నాడ, హరి బెజవాడ, సుధీర్ కొండిశెట్టి, వినోద్ దాస్, లలిత్ వడ్లమాని, మాధవ్ రావు, వేణు బండారు, శ్రీకాంత్ తంగిరాల, శ్రీనివాస్ తంగిరాల, శ్రీనాథ్ రావు.

తరువాత డా. కే.వి.ఆర్. చారిగారు ధ్వన్యనుకరణాలలో తమ ప్రావీణ్యతను ప్రదర్శించారు.

ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూ కూడా తమ అమూల్యమైన కాలాన్ని వెచ్చించి తెలుగులో "Wanted Father" అనే నాటకను ప్రదర్శించినవారు శ్రీయుతులు లక్ష్మీనారాయణ తంగిరాల, మురళీకృష్ణ మానికొండ, డా. కే.వి.ఆర్. చారి, శ్రీరామకృష్ణ చలికొండ మరియు శ్రీమతి మాధవి వేమూరి గారలు. ఈ నాటకకు శ్రీమతి విజయ చలికొండ గారు దర్శకత్వము వహించారు.

సాంస్కృతిక కార్యక్రమానంతరము సభకు విచ్చేసిన అతిథు విందుభోజన ఏర్పాటుకు తోడ్పడిన శ్రీమతులు సావిత్రి జొన్నాడ, విజయ చలికొండ, నిర్మల అక్కిరెడ్డి, భారతీ భావరాజు, లక్ష్మి బండారు, భారతీ కొండిశెట్టి, జ్యోతి రావు, సుశీల సన్నిధి, ప్రభ రఘునాథ్, అన్నపూర్ణమ్మ అల్లూరి, గౌరీ మానికొండ, సీతా శాస్త్రి, పద్మ అయ్యల, లక్ష్మి బూపినేడు, మాధవి పోతేపల్లి, గాయత్రీ రామ్, విజయ ఉమాశంకర్, ఇరా చలికొండ, శేషా గుండపాలు గారలు.

ఇంతేగాక ఆ నాటి కార్యక్రమము జయప్రదము గావటానికి ఎంతోమంది శ్రేయోభిలాషులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహాయ సహకారములు అందించగా ఎంతో దూరాలనుండి హెచ్చు సంఖ్యలలో విచ్చేసిన అతిథులు ఆనాటి వేడుకలను విజయవంతం చేశారు.

## మా రాబోవు సాంస్కృతిక సభలు

1. జూలై 7, 1985న ప్రఖ్యాత నర్తకి కుమారి శోభానాయుడు, మరియు హైదరాబాదు కూచిపూడి ఆర్ట్ అకాడెమీ విద్యార్థులచే రవీంద్రనాథ్ టాగూర్ విరచితమైన చండాలిక నృత్యనాటిక మన సంఘము తరఫున ప్రదర్శింపనున్నారు. వివరములు పై సంచికలో.
2. జూన్ 15, 1985 ప్రఖ్యాత నర్తకీమణి, నృత్యదర్శకురాలయిన శ్రీమతి పద్మిని శిష్యురాలు, మన అధ్యక్షులు శ్రీ జొన్నాడ రామకృష్ణ గారి కుమార్తె కుమారి పద్మప్రియ భరతనాట్య ఆరంగేట్రం, Morristown High School Auditorium లో ప్రదర్శింపబడనున్నది. పూర్తి వివరములకు జూన్ సంచిక చూడండి.
3. శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి గౌరవసభ, పిల్లల వేసవి కార్యక్రమములో కలిపి జూలై నెలాఖరున న్యూయార్కులో ప్రదర్శింపబడనున్నది.
4. ఆగష్టులో మన సమితి వనవిహార కార్యక్రమము ఏర్పరచటానికి తగు ప్రయత్నములు జరుగుచున్నవి.

## వార్తలు

1. పద్మశ్రీ (డా) శ్రీమతి భానుమతీ రామకృష్ణ గారి అమెరికా పర్యటన, శ్రీ రామకృష్ణ గారి అస్వస్థత కారణంగా వాయిదాపడింది. వివరములు అందిన వెంటనే తెలుపగలము.
2. May 25, 1985న జరుగనున్న "శ్రీకృష్ణదేవరాయ విజయం" నాటక ప్రదర్శన, కొందరు నటీనటుల భారత పర్యటన కారణంగా వాయిదా పడింది. వివరములకై తరువాతి సంచికలను చూడండి.
3. ప్రముఖ చిత్రకారులు, సినీదర్శకులు శ్రీ బాపు, ఆయన శ్రీమతి, ప్రఖ్యాత రచయితలు శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ గారలతో కలిసి రానున్న తానా సాంస్కృతిక సభలకు విచ్చేస్తున్నారు. అదే సమయములో హైందవ ధర్మప్రవక్త డా. E. వేదవ్యాస. IAS గారు కూడా విచ్చేయనున్నారు.

# పాము-చీమలు

– శ్రీ బి. శ్రీరామ్ రెడ్డి

బాలిగాన్ని పురుగు ముట్టిందన్న సంగతి గేరివిండా పాకిపోయింది. ఒక్కొక్కరే వచ్చి సూసి పోతున్రు. నాగుబామా! నూనె కట్లపామా! సెడుగా! ఏం కరిసిందని అడుగుతున్రు. సీకట్ల ఏమేడ్సి పచ్చిందో ఎవడు సూసిండుగనక.

సరసర పాకొచ్చి ముల్లు గుచ్చినట్లు పండు దించి పోయింది. బాలిగాడు యేమైంది సెప్పలే పోతుండు. సెమటలు కమ్ముతున్నయానికి. సౌకుదీసి అల్సిపోయిన గుర్రం నోట్లనుంచి నుడుసొచ్చినట్లు వస్తుండ దానోట్లనుంచి.

"ఆ రీన్ని యవ్వ! అందరాని చుట్టూ యీగలు ముసురుకున్నట్లు ముసురుకుంటే యెట్లూపిరాడి సస్తదశ. జర జరుగుండి" అన్నాడో పెద్దమనిసి. జనం కొద్దిగ పక్కకు జరిగిన్రు.

బాలిగాని పెండ్లం పోశమ్మ ఆపనొక్క రాగం దీస్కుంట అని నెత్తికాడ కూసున్నది. పోశమ్మ ముక్కులంగ సీమిడి. కండ్లల్ల కెల్లి నీల్లొచ్చి గదుమకింద కల్సుకోని సంగెమయ్యింది.

"ఊకుకోవే నీయమ్మ! ఆనికేం గాదు. కమ్మరి రవుణయ్య మంత్రిస్తే జరసేపట్లో దిగిపోతది. తలా ఒకేడు పేడిస్తే అవి సూడలేక ఆడు నిజంగానే సచ్చిపోతుండననుకోని సస్తడు. సప్పుడు సేయకని" పోశమ్మను కసిరి "ఆశారి దగ్గర్కుపోయి జర పిల్సుక రారా యెల్లిగా!" అని సెప్పిండు ముత్తయ్య పక్కనున్న పోరగాడికి.

"ఆయిన మన గేరికి, అందుల మనింటికొస్తాడే? నీ తిక్కగాని పెద్దకులపోన్నని, తనే పెద్ద మంత్రగాడి ననుకుంటడు. అసోంటాయిన గింతదూరం నడిసొస్తాడ?" ఇంకొగడన్నడు.

ఆశారి రవుణయ్య ఆ సుట్టుపక్కలంతటికి పెద్ద మంత్రగాడు. ఆయన పేరు సెప్పితేనే పాదరసం లెక్క పారాదే పాముగూడ గడ్డ గట్టి గుడ్లు వెళ్తది. బూమ్మీగ నూక లుండి ఎవడన్న బతికి బట్ట కట్టినా ఆడు నా మంత్రబలంతోటే బతికిండంటడు నూకలు సెల్లినోడు సొర్గం మెట్లుదొక్కినా, అంతైపోయినంక తీసుకొచ్చిన్రు. అందుకే సచ్చిండని సెప్పేస్తడు.

"రవుణయ్య గింతదూరం రాడు. గర్జు మనది. మొక్కు దీస్సుకోనీకె మనం గుడికి పోతంగాని, గుడి మన దగ్గరకొస్తద? గిది గంతె. యింగెత్తుకోండి బాలయ్యను తీస్కపోదం." అన్నడు పెద్దమనిసి.

బాలిగాన్ని ముత్తయ్య భుజం మీదికెత్తుకున్నడు. ఇంగ జనమంత వాల్లెంట రవుణయ్య యింటితోవ పట్టిన్రు. రవుణయ్య ఆ సమయంల తానుంచుకున్న నర్సమ్మతోటి సరసాలాడుకుంటలోపలున్నట్లుండది యీల్లు వోయి దబదబమని దర్వాజాను కొట్టిన్రు. ఏ ముండ కొడుకురా! గిప్పుడు తలుపు కొడుతుండ. రసకందాయంల వున్నోన్ని నీరసంలకు దించుతుండనుకుంట. తిట్టుకుంట తలుపులు తీసిండు. ముత్తయ్య భుజంమీదినుంచి బాలయ్యను దించి ఆడనే పండవెట్టి.

"అయ్యా! యీన్ని పురుగు ముట్టింది" అని ఆ వైనమంతా సెప్పవట్టిండు. రవుణయ్య కోపంలో వున్న సంగతి తెల్వదు కాని, ముత్తయ్య సెంపవాసి పోయేటట్ల ఓ దెబ్బ వెట్టిండు యెంటనే ఆడు కండ్లుదిర్గి పడిపోయిండు దెబ్బకు తట్టుకోలేక. సుట్టుపక్కలున్న పోరగాల్లకంత పవురుసం ముంచుకొచ్చింది. "యీనమ్మ ఆపదంట యింటిముంగలికొస్తె కొడ్తాద్?" అనుకున్నరు. కాని, "అరే పొట్టెగాండ్లు మీకేం దెలుస్తది అది మంత్రం దెబ్బరా! యీన్ని కొడితేనే ఆని యిసం దిగుతద"ని పెద్దోల్లన్నరు. యింగాపోరగాండ్లేద మాట్లాడలే.

ముత్తయ్యను సెంపదెబ్బ సర్సినంక, "యాడకర్సిందిరా!" అనడిగిండు మంత్రగాడు రవుణయ్య.

"ఇంగో అయ్య! గీడ" అనుకుంటా సీలమండ దగ్గర సూయించిండు పెద్దమనిసి.

"అది కాదరా! యాడ ఇంటికాడనా? ఆడివిల్నా అని అడుగుతున్న"

"గొర్కయ్యలు కుంకినంక జొన్న సేనొంక పోయిండయ్యా! గెట్టు పొడ్తె పోతుంటే కాళగడ్డల యాడున్నదో యేమో కాటేసి పోయింది" యేడ్సుకుంటనే సెప్పింది పోశమ్మ.

"ఏం పురుగో సెప్పిండా?"

"లేదయ్యా! కాని తాసుపామనే అనుకుంటుండం. యెందుకంటే ఆయింకల్లె యెప్పుడొగటి తిరుగుతుంటది. గదే కావొచ్చు."

"అదేనో యింకేదన్ననో" అనుకుంట గింత పచ్చియాపాకు దెచ్చి గిది నములరా బాలిగా! అంట యిచ్చిండు. బాలిగాడు నములలేక నములుతుండు.

"యెట్లుండదిరా?"

"తియ్యగుండది బెల్లం లెక్క" బాలిగాడు సిన్నగ సెప్పిండు. గిన్ని పండు మిరపకాయలిచ్చి నములమన్నడీ సారి.

"గివెట్లుండయిరా?" అనడిగిండు రవుణయ్య.

"సప్పగుండయి సొప్ప లెక్క" బాలిగాడన్నడు.

"వోయమ్మో! వోర్నాయినో!!" నెత్తి కొట్టుకున్నది పోశమ్మ. యిసమెక్కినోనిక్కె యాపాకు తియ్యగ, మిరపకాయ సప్పగుంటదని అందరనుకునంగ యిన్నదామె.

"ఊకోవసీ! మంత్రమేస్తుండు దిగిపోతది" ముత్తయ్య పోశమ్మను గదుమాయించిండు.

రవుణయ్య మంత్రం యేస్తున్నడు. "వూడలమట్టి కింద మట్టితొట్టికింద, పుట్టలోజెట్ట, దాన్ని నేను పట్ట, యీవి యిసం దిగ, దాని నోరు తెగ", మంత్రం పెద్దగ సదువుతున్నాడు. యాపమండలతోటి తుడుస్తున్నడు.

పొద్దు బారెడెక్కింది. జరజర కోలుకున్నడు బాలిగాడు. రవుణయ్య మంత్రం పారిందనుకున్నారు. ఆయన మంత్రం యింతొరకు పాటి దప్పలేదు. యాడంగ తప్పుతది. యీయనెంత సత్తెమంతుడు. యెంత నీతిమంతుడు యెవరికీ తెల్వదు. గందుకనే పాలమీది పొంగుకు నీల్లు సల్లినట్ల సల్లగ దిగిపోతది యిసం అనుకున్నరు.

బాలిగాడు ఆని బలగం రవుణయ్య యింటికాడనే వున్నరు. గంతట్లనే పటేలు అంజిరెడ్డి దగ్గర్నుంచి జవానురుకొచ్చిండు. బాలిగా పటేలు పిలుస్తున్నడనుకుంట.

"ఆడు సావుబతుకుల్ల వుంటె యెట్లొస్త దయ్యా పోపో!! పటేలుకు సెప్పు బాలిగాన్కి తెల్లారగట్ల పాము కరిసింది." అని సెప్పిండు ముత్తయ్య

"అదిగాదు గోదల్నిడువనీకె ఆని కొడుకు గూడ వస్తల్డంట అగ్గిమీద గుగ్గిలమైతుంటాయిన" జవానన్నడు.

"యిల్లుకాలి ఒకడేడుస్తుంటే. పెండ్లం కావాల్నని యింకోడేడ్సిండంట! గట్లున్నది పటేలు యవ్వారం. తండ్రి ఆపసోపాలు పడుతుంటె కొడుకుదగ్గరుండాల్నా! లేదా?" అడిగిండో పెద్దమనిసి.

'నాకు దెల్వదీపీకులాట' అనుకుంట పోయిండు పటేలు జవాను.

"ఆయనకు దగ్గోడే యీడుగూడ." జవాను పోతుంటె అందరనుకున్నారు.

కొంచెంసేపటికే పటేలు అంజిరెడ్డి ఆడికొచ్చిండు, దొర సుట్ట తాగుకుంట. దోతి సెంగులు సెక్కుకుంట. "ఆరి బాలిగా! కంకులెవరిరిసిన్రా సేల?" అడిగిండు పటేలు.

అప్పుడప్పుడే కోలుకుంటున్న బాలిగాడు, "ఎవరిసేలయ్యా!" అనడిగిండు.

"ఎవరిసేలంట వేందిరా లంజకొడ్క నా సేల! రేకలు వారేటప్పుడు పోయిసూస్తే అంత మొరికివెట్టినట్లు కనిపిస్తుండది." అన్నడు పటేలు.

"నీ సేలకు రాలేదు పటేలా! నాకు తెల్వదు." జవాబు సెప్పిండు బాలిగాడు.

"నాకు తెల్సు! గాడ్దికొడుకా అదెవరు చేసిన పనికాదు. నీకు దప్ప. నా దగ్గర సుబూతుండదిరా! నీవే కంకులేరినవ్?" కొంర్డించి వూసిండు పటేలు.

"ఎవరు సూసిన్రంట పటేలా?"

"తెలుగోల్ల పోరగాడు సెంద్రయ్య. మోటగట్టనీకె గొరుకొయ్యలు కుంకినంక పోతుంటే నీ వెదురుగాలే?"

"అయిన! అయితే?"

"నీ దగ్గరిప్పుడు మూటుండెనా?"

"వుండె! వుంటే?"

"అదేం మూటరా! జొన్నకంకిగాదూ? నా సేల యేరలే?"

"జొన్నకంకేగాని నీ సేలగాదు పటేలా! నా పొలంలదే" నెత్తిన సెయ్యేసుకోని పెమానంజేసి సెప్పిండు బాలిగాడు.

"నీకు పొలమాడం గొచ్చిందిరా లంజకొడ్క?" గుడ్లురిమి సూసిండు పటేలు.

"గదేంమాట పటేలా! మీ సెల్కవతలిగె రాన తున్క యీన్దేగదా?" అన్నడు ముత్తయ్య.

"గైరాను దున్నుకోమని సెప్పినంతల్నే వానిదైపోయినాది? కాస్తుయింకోని పేరు మీదుండది. ఏదో పోరగాన్ని గోదలు కాయనీకె వుంచిండుగదాని దున్నుకోమన్న. మల్ల నా పొలం గిలం అన్నవంటే పండ్లిరుగ తంతా?" పండ్లు నూరిండు పటేలు.

"సర్కారు పొలాలు గూడ మీ పేర్ల మీదుంటయా? నాయం గీయం యేం లేదా యేంది? పదేండ్ల మట్టి దాన్ని దున్నిక బతుకుతుండ. దాంట్లెల్లిన గింజలు తింటుండ?" బాలిగాడన్నడు.

"ఆ గైరాను తున్క నీ కూరికియ్య లేదు కొడ్క! భూంపాయికిచ్చిన. పండిందాంట్ల నాకు పాలుంటదని తెల్వదా?"

"పదేండ్ల నుంచి లేని పాలు యిప్పుడేడంగొచ్చింది? నా రెక్కల కష్టం నేను దిన్న. అండ్ల తప్పేంది?"

"బిడ్డా! శాన శాన మాట్లాడుతుండవ్! కండ్లు నెత్తికెక్కినయ్' నీ పోరగాడు నా దగ్గరున్నడుగదాని యిన్నేండ్లు అడిగలే యిప్పుడడుగుతున్న. అవునూ! నీ పొలమైతే రాత్రిపూట దొంగతనంగ యెందుకేసుకున్నవ్‌రా కంకులు?" గాండ్రకొట్టిండు పటేలు పులిలెక్కన.

"రాత్రి యింటికొచ్చినంక మా యింటిది సెప్పింది ఏందయ్యో పొద్దటికి సంకటొండుకోనీకె పిడికెడు గింజలు గూడ లేవని. తెల్లారగట్ల పొయ్యిగిన్ని అయినయిన కంకు లేరుకొరారాదూ! సేబదుల్లు గూడ పుట్టేటట్లు లేవన్నది. అందుకని పొయ్యి యేరుకొచ్చి కొట్టుకున్న తప్పేం జేసిన?" తానేం తప్పు సేయలేదన్నడు బాలిగాడు.

"దొంగముండా కొడుకా నాకే ఎదురు మూల్గుతావ్! నీ యబ్బ పొలమా? మీదంగ దబాయిస్తవ్! ఎవడనుకున్నవ్ అంజిరెడ్డిరా! నీ గుండెల్ల నిద్రవోత కొడుకా" కోపం తోటి అరిసిండు పటేల్ అంజిరెడ్డి.

"నీ యింట్ల నీవు నిద్రవోవయ్యా! నాకేంది. నీ సొమ్ము తినోన్నెన్ని అడుగు" నీరసంగా జవాబిచ్చిండు బాలిగాడు.

"మాటలు శానొస్తుండయి బిడ్డా తన్నిదంతే సస్తవ్."

"తంతరయ్యా! తంతరు. మేం పడున్నంత కాలం తంతరు. ఎదురు తిరిగినంక మీ యిజ్జతేముంటది."

"మాటకు మాటందిస్తావురా! తన్నకుంటె ముద్దు పెడ్తార్" అనుకుంటనే బలం కొద్ది బాలిగాని గజ్జల్ల తన్నిండు పటేలు.

అమ్మా అనుకుంట యిరుసుకపడ్డడు బాలిగాడు. బాగా దెబ్బ తాకింది. కండ్లు మూసుకున్నడు. "సూస్తరేంద్రా! యెయ్యిన్రా పటేలుగాన్ని" అని లేసిండు ముత్తయ్య. అక్కడ మిగిలినోలు నోరిప్పలేదు. సేతులెత్త లేదు. ఎందుకంటే ఆల్లంతా పటేలు దగ్గర మిత్తికి పైసలు దెచ్చుకుంటరు. నాగుకు గింజలు దెచ్చుకుంటరు యెదురుదిరిగితే ఆటినక్కడ్నే కక్కమని పీచదీస్తడు. అందుకేయెవరేమన్లేదు.

బాలిగాడు కిందపడ్డోడు మల్లలేవలేదు. పోశమ్మ నెత్తి నోరు కొట్టుకున్నది. ముత్తయ్య బాలిగాని ముక్కు దగ్గర యేలు వెట్టి సూసిండు. వూపిరాడ్తలేదు. కమ్మరి రవుణయ్య గీ పాము కాటుకు నా దగ్గర మంత్రంలేదని యాపమండలు యిసిరేసిండు.

పాము పడిగిప్పి ఆడనే ఆడుతుండది. దానాట కట్టించనీకె యీ నల్లసీమలు. బొంచ సీమలతోటి కాదు— సలిసీమలు కావాలె. అందుకే పకూర్కి కురికిండు ముత్తయ్య— తన కులపోల్ల సలిసీమల సేయనీకె. పాము పొగరు అణ్గదొక్కనీకె.

—బి. శ్రీరామ్ రెడ్డి

# K A M A L A   E N T E R P R I S E S

(Indian Groceries, Video Rentals & Jewelry)

251 FRENCH STREET (Near CHICKS INN) Rt. 27

NEW BRUNSWICK, NJ 08901

* One Stop Shopping For All Your Daily Grocery Needs

* One Of A Kind Jewelry To Satisfy Your Taste

**YOUR SATISFACTION IS OUR PRIME CONCERN**

* Fresh Vegetables
* Sale of Jewelry & Groceries
* Latest Video Movies In Hindi And All The South Indian Languages
* Telugu & Hindi Records And Telugu Books For Rental
* Red Carpet Service
* Well Known PRIYA Pickles
* Quality Jewelry
* Indian Sweets & Munchies

$$$$$$$$$$$$$$$$$$.
COMPETITIVE PRICES
$$$$$$$$$$$$$$$$$$

*****************
COURTEOUS SERVICE
*****************

++++++++++++++++
QUALITY SUPPLIES
++++++++++++++++




Close to Middlesex and St. Peter's Hospitals, New Brunswick Rail Road Station North Brunswick, Somerset.

NEW

####################
HOURS OF OPERATION

Mon - Fri. 10am - 8pm
Sat,Sun &
Holidays 8am - 8pm
####################

######################
FOR FURTHER INFORMATION

CALL: MR. Y.S. MURTHY

(201) 246-8262
######################

Youth Forum K.V.Rao.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH.

In this forum, every month some 20 questions, both interesting and trivial will be asked and answers in detail will be provided elewhere in the issue. Readers are requested to contribute to this forum.

1. Who was the only President of USA who was President for one day only ?
2. Three countries have their national flags practically identical. Which are those three countries ?
3. Who publishes the Wall Street Journal, the most read weekday newspaper ?
4. What do "May day" stand for ?
5. Six countries have 'Rose' as their national emblem. Which are they ?
6. All of us know that 'Mona Lisa' was painted by the great Leonardo de Vinci. Is there any 'duplicate' ever painted by the same person ?
7. Can you guess what this is "ПЕПСИ-КОЛА" ?
8. H.M.S.Trinidad, the Royal Navy's (England's) best destroyer ever built. It was hit by a torpedo and crippled in World War II. Who fired that Torpedo - Japan or Germany or USA ?
9. Which grapes produce the best wine ?
10. The world's costliest and most prized painting 'Mona Lisa' is said to have two defects in the person picturised ! Do you know what they are ?
11. Hawaian islands: How many of them are there ?
12. Amongst all the lakes in USA which is the biggest ?
13. Did Alfred Hitchcock, the master of suspense movies, ever win an Oscar and if so, in what year and what for ?
14. Where are the 'longest chain of islands' ? Who owns them ?
15. What countries' flags were first erected on Mt Everest, when it was conquered for the first time ?
16. Was Adolf Hitler ever graced as the 'Man of the Year' by Time magazine?
17. Name a few Presidents of USA who studied at Harward University.
18. Which is the largest American city (in square miles) ?
19. All of us know that the Earth rotates around the Sun. But is the Sun stationary ?
20. Amongst all the New York subway trains, which is called humorously as the 'Oriental Express' ?

ANSWERS: PPS 24 & 25

## INTERESTING FACTS*

Collected by K.V.Rao

# The Moon is going farthar from the Earth by half an inch every year !

# The ice at North Pole is 10 feet thick only in some places, while the ice at South Pole is 1½ miles thick in most places !

# The shark is the only fish that can blink both of its eyes at one time !

# Amongst the Siamese Twins, (if they survive), one is always right handed while the other is left handed !

# In all recorded history, not even one of the great lakes - anywhere in the world - has ever completely frozen !

# The coldest 90 days of USA are from December 5th of one year to March 5th of next year !

# Pigs can be trained to sniff out Marjuana, like dogs; but somehow they can not 'pick up' other drugs, like cocaine etc.!

# We burn approximately 0.043 calories per lb wt per hour during our sleeping time !

# John Sullivan always entered the boxing ring, after his opponent entered and won his matches, except once, only once when he entered first in his match against Jim Corbett, to whom he lost !

# One million one dollar bills weigh approximately one ton !

* From ABC News on 'Good Morning America'. You can also pick up these interesting facts and send them.

# అమెరికా యిల్లాలి ముచ్చట్లు ..... కిరణ్మయి, HASBROUCK HEIGHTS, NEWJERSEY

నన్నో రచయిత్రిని చేసి నిలబెట్టుదామనుకున్నారాయన. నాకు తోస్తేనా! ఏదో రెండు ముక్కలు కంఠతా పెట్టి, నాలుగు గీతలు గీసి, నా పేరు వెనుక రెండు అక్షరాలు తగిలించుకున్నాను. ఎవరెవరో అన్నట్టు "బ్రతకలేని (B) అభాగ్యురాలు (A)" అని. ఏమన్నా చేద్దామనుకుంటే మా వాళ్ళు చేయనిస్తేనా. హైస్కూలు ప్యాసయినప్పటినుండీ ఒకటే పోరు. మీ అమ్మాయికి పెళ్ళి చేయరా అని. మా యింట్లో కాకపోయినా వీధిలోని ప్రతి యొక్కరికీ నా విషయమే కావాలి. ఒక్కోసారి గర్వంగా కూడా ఉండేదనుకోండి. ఎక్కడో వుండే మోహన్ రావాలని మా యింటిముందు సైకిలు మీద అటూ యిటూ నాలుగుసార్లు తిరిగినప్పుడు, బస్సులో ఆ పోకిరీవెధవ తన నల్లకళ్ళజోడు తుడుస్తూ నా ప్రక్కనే రుమాలును జారవిడిచినప్పుడు కొంచెం కోపం వచ్చినా సరదాగా వుండేది. కాలేజీలో ప్రతి యొక్కరికీ పేర్లు పెట్టడం, ఫ్లాస్కులో మామిడికాయలు, తేనీరు తెప్పించుకుని తినడం, త్రాగడం, సినిమాలకని ప్రత్యేకంగా తయారవడం, ఆనాటి హీరోలను చూసి ఏమేమో ఊహించుకోవడం, బాధ్యతలున్నా, బాధ్యతారహితంగా ప్రవర్తించడం — ఇవన్నీ జ్ఞప్తికి వస్తూంటే వళ్ళు జలదరిస్తుంది. ఆ సరదాలు, ఆ కాలాలు వేరు. ఈ మధ్యన వేటినీ పట్టించుకునే తీరికే వుండటము లేదు. ప్రొద్దున్నే లేవడం, మా అబ్బాయిలకు, అమ్మాయికి 'లంచ్' కట్టివ్వడం, తిన్న 'బ్రేక్‌ఫాస్ట్' గిన్నెలు కడిగేటప్పటినుండీ మళ్ళీ పడుకునే వరకూ తీరికే వుండదు. మా అక్కయ్య అంటుంది గదా.- 'స్విచ్ ఆన్ చేయగానే పనులన్నీ అయిపోతాయి గదా' అని. ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పాలో లేదో కూడా తెలియదు. అదేదో అమెరికా అంటే భూతలస్వర్గమేనని వారి భావనలో. మనమేమో దివినుండి భువికి దిగి వచ్చిన దేవతలమూ, వరాలిచ్చే వేల్పులమూ యని. ఇదీ బాగానే వుంటుంది. ఆ క్షణాలలో రెప్పలార్చని దేవతల లాగా వుండవచ్చు కదా యని. రాను రానూ ఏళ్ళు వచ్చే కొద్దీ, అనుకున్నవీ, ఊహించుకున్నవీ సాధించలేక పోతున్నాము కదా యని ఒకటే ఆలోచన, నిస్పృహ. ఇలా అంటే మా వదినె కొక్కటే కోపం. 'మీకేం. అన్నీ తెచ్చియిచ్చే ఆయన, మణిపూసల్లాంటి కొడుకులూ, కూతురూ, కాలుమీద కాలేసుకుని కూర్చుని తిన్నా తరగని ఆస్తిని సంపాదించారుగా మీ వారూ' అని అంటూంటే ఇది అసూయా, లేక మేము ఈ బంధాలను ప్రశ్నించామా, మంచి నటకులమా అని అనిపిస్తుంది. అమెరికాకు వెళ్తున్నామంటే మంచి సరదాగా వుండింది. అసలు నాకు జరుగుతున్నది కలా, నిజమా అర్థం కాలేదు. ఆ రోజులు ఎంత త్వరగా గడిచిపోయాయో! ఆ రోజున కాలేజీనుండి ఆఖరు పరీక్ష వ్రాసి యింటికి వచ్చేసరికి ఇంట్లో ఎవరో కూర్చుని మాట్లాడుతున్నారు మా నాన్నగారితో. ఎవరూ అని అంటే, అమ్మేమో, మాట్లాడక ఊరుకో అని కంటితోనే మందలించింది. తరువాత తెలిసింది. ఆయన మేనల్లుడు అమెరికాలో చదువుకుంటున్నాట్ట. ఈ మధ్యనే చదువయిపోయి ఉద్యోగము కూడా చేస్తున్నాట్ట. మూడు వారాలు సెలవు తీసుకుని పెళ్ళి చేసుకునేందుకు వస్తున్నాట్ట. ఆ మూడు వారాలలోనే పెళ్ళిచూపులు, పెళ్ళి అదీ అన్నీ అయిపోవాలట. ఆతను చూస్తున్న పెళ్ళి కుమార్తెల లిస్టులో నేనూ ఒకరినట. ఇక మా అమ్మా నాన్నల సంతోషానికి పట్టపగ్గాలు లేవు. అప్పుడే నేను అమెరికాకు వెళ్తున్నట్టు ఒకే హడావిడి. ఈ సంబంధమే కుదరాలని తిరుపతి మొక్కులూ అవీ అన్నీ అప్పుడే అయిపోయాయి. మా నాన్నగారి దగ్గర నాకు కొంచెం చనువు ఎక్కువ. అప్పుడే అడిగాను. మరి ఆతను చదివిన చదువేమిటో. ఏం ఉద్యోగము చేస్తున్నాడో, వాళ్ళ వాళ్ళందరూ ఆతన్ని చూసి నాలుగేళ్ళయింది గదా మరి మనిషి ఎలా మారాడో అన్నీ కనుక్కొన్నారాయని. నాన్నగారు వాళ్ళ మేనమామ కూడా యీ విషయాలేవీ తెలియవట. వెళ్ళేటప్పుడు బాగా బుద్ధిమంతుడట. తరువాత వాళ్ళ కుటుంబం వాళ్ళు చాలా మంచివారుట యని. అమ్మేమో, 'అదేం చోద్యమే, వాళ్ళంతట వాళ్ళే వచ్చి పిల్లను చూస్తామంటే యివన్నీ అడుగుతామా? నిదానంగా నీవే తెలుసుకుందువు గానీలే' అంది. అప్పుడేమో గంగిరెద్దు లాగా తలవూపానేమో ఇప్పుడు మాత్రం ఆ విషయాలన్నీ అడిగితీరేదాన్ని. మగవాడికి ఉద్యోగం వుండి, కన్నూ ముక్కూ వుంటే సరిపోతుందనే వాళ్ళు. మనమేమన్నా లేచి పోయామా! మనకూ వున్నాయి కోరికలు అవీని. ఈ విధంగా మాట్లాడుతే అమెరికా వచ్చి, ఇక్కడి నీళ్ళు వంటబట్టి, WOMENS LIB (తెలుగులో స్త్రీ తెగింపు అంటే బాగుంటుందేమో) అంటున్నావు, ఇండియాలో నీవుంటే మాకెంతో బాగుండేది అంటారాయన. అమ్మయ్యో! అప్పుడే మూడయింది. మా పెళ్ళిచూపుల తతంగం మళ్ళీ చెప్తాగా........

(ఇందులోని సంఘటనలు, వ్యక్తిత్వాలు కేవలం కల్పితాలు. ఎవరికన్నా అన్వయిస్తే యాదృచ్ఛికం. మా బాధ్యత లేదు .................. కిరణ్మయి.

(పురాణం సీత గారి ఒరవడిలో - కృతజ్ఞతలతో — కిరణ్మయి.

## INDIA

By Jyotsna Rao Somayajula (9½ yrs.)
Colorado Springs, Colorado

India is a land for the free,
where I want to be.

Bombay, Madras, Calcutta, New Delhi
make it the place where I want to be.

Benares, Bangalore are places to explore
Himalaya and Mt. Everest both come
hand in hand.

Don't forget the Tajmahal, one of
the seven wonders of the world.

India, the place
where I want to be.

## MATCHSTICK PUZZLES

K.V.R.

Here are a number of intersting match stick puzzles. We shall start with easy ones and go for big ones later.

1. The equation given below is wrong. Changing only one matchstick, get the equation corrected : 10 sec.



2. The pattern below shows 5 squares. Move only 2 matchsticks and make 4 identical squares: 20 sec



3. Here are 6 triangles; Remove 3 match sticks and get 3 triangles. 30 sec



4. Rearrange the following 6 matchsticks to form another 6 sided structure by adding 3 more ? 40 sec



Scoring : If you can solve within the time limit set, you will score that many points. For every additional second you take, you loose one point. A score of 90 or more is excellent.

HERE COMES THE BIGGIE !

A farmer had 13 hurdles (arranged in the following fashion) to keep his sheep in 6 equal size and shape pens.



Oneday somebody stole a hurdle. Can you help the farmer to rearrange the hurdles, so that he still has 6 pens of equal size and shape ?
STILL WORSE: He lost one more hurdle. Can you now help again to make 6 pens of equal size and shape with 11 hurdles only ?

For Answers : P.20

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP

EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*

VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

THE DIVINE ACTS OF CHILD KRISHNA -- Education under a teacher - Gifting the teacher

--- Smt. Atluri Annapoornamma, Bridgewater, NJ.

Seeing Balarama and Krishna growing stronger and handsomer day by day, Nanda and Yasoda thought of sending them to school. After consulting with their KULAGURUVU (Head Priest) Garga, they did upanayanam ( a sort of induction into society like baptism) on a grand scale. On the advice of Garga they went to Kasi and left the children under the guidance of Sandeepa and returned to Vrepalle thinking about them only.

Balarama and Krishna learnt under Sandeepa like ordinary people. They never contradicted the teacher, never disrespected him and never disobeyed his orders. Sandeepa felt very happy to see the children studying with devotion and obedience. Being gratified he taught them Logic, Grammar, science, economics and moral values. Though Krishna and Balarama stayed with the teacher for 64 days only they learnt all 64 varieties of subjects.

Sometimes Sandeepa used to cry while talking to the students. The students were afraid to ask him the reason. But one day Gopala asked, " Oh Guru! What is the reason behind the tears. If you feel that we should be told about it we are eager to know." With that prayers more tears started rolling down the cheeks of Sandeepa. Then Krishna again said," Oh! Mightiest of all Gurus! We try to solve your problem. Please do not hesitate to tell us thinking that we are kids." Then Sandeepa said," I am fortunate to have students like you. My conscience tells me that you would complete the task I am longing for....." and hesitated. Balarama then said," Sir, We are like your own children. we will try our level best to make you happy. Please let us know your predicament." Obtaining the assurance Sandeepa started to tell them his story...... REST IN THE NEXT ISSUE OF TELUGU JYOTI.
(Translated by Dr. Kidambi RAghunathan, Editor)

Some 'wacky' laws in some states :

It is NOT illegal to come dead drunk to any Court in Pennysalvania - and give even evidence under an oath, so long as he does not disturb the proceedings !

**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

Tax Planning
Accounting Services
Tax Preparation
Audit Representation
IRA/KEOGH Plans
Personal Financial Planning
Deferred Annuities
Tax Advantaged Investments
Income Splitting Devices
Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

01845 1284

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

# కృష్ణలీలలు - గురువు వద్ద విద్యలు నేర్చుకొనుట - గురుదక్షిణ.

- శ్రీమతి ఆటూర్లారి అన్నపూర్ణమ్మ, BRIDGEWATER, N.J.

బలరామ కృష్ణులు దిన దిన ప్రవర్ధమానులై దినకరునివలె తేజోవంతులగుచూ ప్రకాశించుచుండిరి. నంద యశోదలు ఆ బాలుర భవిష్యత్తును యోచించి మాయకు బద్ధులై విద్యలు నేర్పించవలెనని సంకల్పించి వారి కులగురువైన గర్గుని రప్పించి శుభముహూర్తములను నిర్ణయించి అత్యంత వైభవముగా ఉపనయన సంస్కారములను గావించి, అనేక దానధర్మములు చేసి చూచువారలు ఆనందించునట్లుగా అనేకమైన వేడుకలు జరిపించిరి. గర్గునితో సమాలోచించి, కాశీనగరమునందున్న అవంతీనగరవాసియైన సాందీపుని యొద్దకు బలరామకృష్ణులను విద్యార్జనకై పంపిరి. అంత దూరము బిడ్డలను పంపుటకు బాధపడినా, "గురువులేని విద్య గుడ్డి విద్య" అని తెలిసికొని, వారే స్వయముగా కాశీ నగరము చేరి, సాందీపునకు బిడ్డలనప్పగించి భారమైన హృదయములతో వ్రేపల్లె చేరిరి నందయశోదలు.

ఆనాటి నుండియు బలరామకృష్ణులు సర్వసామాన్యులవలె గురువు చెంత భయభక్తులతో మెలగుచూ విద్యలనభ్యసించుచుండిరి. గురువునకు అడ్డుచెప్పుటగాని, ఆజ్ఞను మీరుటగాని, అవిధేయ ప్రవర్తనలుగాని ఏనాడునూ యెరుగరు. అట్టి భక్తి కలిగి వినయ విధేయతలతో చెప్పిన పాఠములు నప్పజెప్పుట తప్ప అన్య చింతనలను తలలో చేర్చక మెలగుచున్న ఆ బాలురను జూచి సాందీపుడు తనలో తాను ఉప్పొంగిపోయెడువాడు. అచిరకాలములో తర్క, వ్యాకరణ, ధర్మశాస్త్ర, అర్థశాస్త్రాది విద్యలనన్నింటిని చెప్పెను. అతి మేధావంతులయిన మన బలరామకృష్ణులు గురువు యొద్ద అరువదినాలుగు దినములే వుండినను, అరువదినాలుగు విద్యలనూ నేర్చుకొనిరి. శిష్యులతో మాట్లాడుతూ సాందీపుడు మధ్య మధ్య పొంగి పొరలి వచ్చు దుఃఖమును ఆపుకొనలేక కన్నీరు కార్చుచుండెడివాడు. గురువుగారు అట్లుండుటకు కారణము తెలియక అడుగుటకు వెనుకాడుచుండెడివారు. ఎట్టకేలకు ఒకనాడు గోపాలుడు గురువువద్ద వినయముగా చేతులు కట్టుకుని "గురూత్తమా! మీ కన్నీటికి కారణమేమి? ఆ కారణము మాకు తెలియవచ్చునని మీకు తోచిన తెలియజెప్పుడని" అడిగెను. ఆ ప్రార్థనతో సాందీపునకు మరింత దుఃఖము కలిగి కృష్ణుని కౌగిలించుకొని గోడుగోడున యేడ్వనారంభించెను. గోపాలునకు అన్నియూ తెలిసియూ తెలియనివాడివలె నటించుచూ "గురుదేవా! మీ దుఃఖ కారణము తెలిపిన దానిని నివారించుటకు తగిన ప్రయత్నములు చేసెదము. పిల్లలమని సంశయించక తెలుపుడని" అనేక విధముల ప్రార్థించగా సాందీపుడు సంతసించి బలరామకృష్ణులను ఇరుప్రక్కలా చెంత చేర్చుకుని, "నాయనలారా! ఇట్టి శిష్యులు దొరకుట నా భాగ్యము. మీరు సామాన్య బాలురు కారని నా అంతరాత్మ బోధించుచున్నది. అందువల్లనే యీ కార్యము మీవల్లనే సాధ్యమగునను దృఢసంకల్పము నన్ను ఒత్తిడి చేయుచున్నది. నా ప్రాప్తి ఎట్లున్నదో?" అని అతిగ కన్నీరు కార్చదొడగెను. బలరాముడు గురుని పాదములు బట్టి "గురూత్తమా! పుత్ర సమానమైన మాపై సంశయమెందులకు? మీకానందము కలిగించుటకు మా ప్రాణములనైనా అర్పింతుము. సెలవిండ"ని ప్రార్థించ, సాందీపుడు సంశయించక జరిగిన సంఘటనను చెప్ప మొదలిడెను . . . . . . . . . .

(మిగిలినది తరువాతి సంచికలో)


# CORAL & JADE NOVELTY

## 80-35, 159TH STREET, JAMAICA, N.Y. 11432

CORAL, JADE, OPAL, AMETHYST, MALACHITE, TURQUOISE,
GOLDSTONE, TIGEREYE, GARNET, HEMATITE, CRYSTALS &
JAPANESE PEARLS

FASHION JEWELRY SETS IN
CUBIC ZIRCONIA
CORAL ROSE & JADE LEAVES
MANY MORE COMBINATIONS

**GOLD BANGLES**

FREE COLORED BROCHURES: Send stamped & self addressed No. 10 envelope (39ct. stamp)

FOR MAIL ORDERS CALL OR WRITE TO:

SHANTA BHAT (718) 591 5154

PROBLEM OF THE MONTH (APR'85)

Q. The vowel 'a' is very commonly used alphabet. Counting from one how high you will have to count before you reach a number which has an 'a' in it?

Answer: One thousand! None of the earlier numbers in written language has an 'a' in them!!!

PROBLEM OF THE MONTH MAY '85

Q. Name two fairly commonly used 'longest' words in English. (Say, each one should be about 21 letters long).

Answer in the next issue.

YOUR CONTRIBUTIONS FOR THIS COLUMN ARE WELCOME. PLEASE PARTICIPATE AND ENJOY THE FRUITS OF ASSOCIATION. Please also inform us about your thoughts on the articles and information in TELUGU JYOTI. Please feel free to call or write to us.

- Editor.

# All about maturity

Ask any executive what it takes to be a business leader and somewhere on the list will appear "maturity."

But what, precisely, is that elusive quality? What does it consist of?

Here are two lists of qualities that associated with psychological maturity...and its absence. Judge yourself for yourself.

| Mature | Immature |
|---|---|
| Has good self-image | Has poor self-image |
| Not sensitive to criticism | Sensitive to criticism |
| Tolerant of others | Critical of others |
| Admits mistakes | Can't admit own mistakes |
| Communicates well | Communicates poorly |
| Self-assured | Lacks confidence |
| Less need for approval | Needs approval of others |
| Can easily give approval | Seldom approves of others |
| Learns from mistakes | Slow to learn from mistakes |
| Comfortable with people | Uncomfortable with people |
| Decisive | Indecisive |
| Understands what makes people tick | Doubts people's motives |
| Confident | Self-conscious |
| Works well with others | Works poorly on a team |
| Has humility | Often arrogant |
| Candid | Secretive |
| Positive | Negative |
| Good self-discipline | Poor self-discipline |
| Persuasive | Argumentative |
| Flexible | Dogmatic |
| Calm | Emotional |
| Considerate | Inconsiderate |
| Non-defensive | Defensive |
| Goal-oriented | Apathetic |
| Responsible | Often irresponsible |
| Patient | Impulsive and expedient |

Collected by Bhavaraju

4811 Stelton Rd.
South Plainfield
N.J. 07080

(201) 753-0620

TAJ MAHAL BOUTIQUE & SUPER MARKET

* Full line of Indo-Pak Groceries
* Spices, Nuts, Sarees
* Appliances 110v & 220V and Accessories
* Fresh Vegetables Every Week
* Audio & Video Cassettes
* 2000 Movies in VHS Video in Hindi, Tamil, Telugu, Malayalam, Punjabi, Pakistani and also English.

VISIT US AND TRY OUR SERVICES

Store Hrs: Tuesday thru Saturday 11 A.M. to 8.30 P.M.
Sunday 11 A.M. to 7.30 P.M.
Monday Closed.

[We accept Mail Orders by UPS or COD]

# మధ్య వీధి మందారం

శ్రీహరి కోమల్ని తీసుకుపోయాడు. కాదు ఆమే శ్రీహరిని తీసుకెళ్ళింది.

"ఆ స్నేహాన్ని మొదట్లోనే పరికేయమని గోల పెట్టాను."
"ఈ వూరొచ్చినప్పట్నించీ మొదలైందట వ్యవహారం"
"డాక్టర్లూ అనుమానంగానే చెప్పేరు...."

"వయసు .... వయసు.... శ్రీహరి వయసులో వున్నాడు. పెళ్ళి కాలేదు....తల్లి తండ్రీ యెవరో....గాలికి పెరిగి ఈ ఊరొచ్చాడు. వాడు రాత్రికి రాత్రే యీ ఘోరం చేశాడు."

"వాడికి లేకపోతే పోయింది....దానికి వుండొద్దూ.... రాజిగాడితో.... బాచిగాడితో.... తోట కృష్ణతో సరసాలాడుతుంటే తప్పించేశామా....ఇంకెక్కడ చూడగలం?"

ఇలాగ ఊరికి నిప్పంటుకున్నట్లు గోలపెడుతున్నారు జనం. ఎవరికి తోచిన విధంగా వాళ్ళు....ఎవరి ప్రజ్ఞావిశేషాలతో వాళ్ళు పిలవలుపలవలుగా చేసి చీమతలకాయను చింతకాయను చేయడానికి చూస్తున్నారు.

పనులన్నీ స్తంభించిపోయాయి....

ఎక్కడబడితే అక్కడ....

పదహారు గముల మూలరాయి మీద.

సింహాలదేవిడీ ఎదురుగ్గా....

కుమ్మరి దిబ్బ అక్కిరెడ్డి రాముల లోగిట్లో. ఇటు కానెమ్మ గట్టు నుంచి అటుపైనాపిల్ కోలనీ వరకు.

ఒక్క కాముడి ఇంట్లో తప్ప.... ఎందుకంటే– కాముడి వయసు ఏభై దాటి వుంటుంది. అక్కడక్కడ తెల్లబడుతున్న వెంట్రుకలతో బాటు, ముడతలు పడుతున్న శరీరంతో బాటు మనిషి వేదాంతిలా మహానుభావుడిలా అన్నీ తనవరకే అనుకునే బాపతుల్లో తనొకడు.

కాముడికి భార్య వుంది. ఆమెకీ వయసుంది. ఆ వయసుకి మించిన అందమూ వుంది. వాన్ని మించిన ఆకర్షణా వుంది. ఐనా ఆమె అంటే ఆమె సాహచర్యంలో అముదం తాగిన మొహం పెడతాడు. దానికీ కారణముంది. ఆ కారణం చాలా మందికి తెలుసు. సుబ్బులంటే–

అతగాని ఏకాంత సామ్రాజ్యాన్ని పాలించే అంతరంగిక అప్సరస. ఆమెకీ చాలా అందముంది. ముసలితండ్రి ఆస్తీవుంది. అంతకు మించిన గర్వమూలాంటి వగైరాలూ వున్నాయి. కానీ.

కాముడి చేరువలో అవన్నీ బలాదూర్.

ఇక కాముడు ఇల్లాలు గురించి అతను పది మందితో కాకపోయినా అతని పార్టీ పరివారంతో. మందు పార్టీలోనో, చిందుల పార్టీలోనో చెప్పడం ఆమె అతగాణ్ణి ఖాతరు చేయటం లేదట. ఎందుకంటే ఆమె ముట్టుకున్నా. పట్టుకున్నా గొంగళిపురుగులా ముడుచుకుపోతాడట. "అదేదో మాయరోగం" అనేదట మొదట్లో అంతలోనే సుబ్బుల్ని చూసి వుబ్బిపోయే అతగాడితత్వం నెమ్మదిగా గ్రహించి ఇక ఇలా ప్రచారాలు మొదలుపెట్టిందట. ఏమనీ "అతగాడికి ఆరవతనం....?" అని.

అది అలా వుండగా కోమలి నిజానికి సుబ్బులు కూతురే అయినా....ఈ ఇద్దరిలో ఎవరి కూతురో తెలీకుండా పెరిగింది. కారణం కాముడి పట్టమహిషి కూడా కోమల్ని అంతలా ప్రేమించడమే.

కోమలి అందంగా వుంటుంది వయస్సులోకి వచ్చినకుర్ర వాళ్ళ మనసుల్ని మత్తెక్కించే పాలరాతి బొమ్మలాగ, అకాల వసంతంలో పూసిన తియ్య మామిడి కొమ్మలాగ, చీకటి ప్రపంచంలో ఒక్కక్షణం వెలిగి మెరిసిన విద్యుల్లతలాగ, అందుకుందామన్నా అందని కోరికలాగ కోమలి వుంటుంది.

ఎందుకంటే వయసులోని వాళ్ళకేకాదు–తల నెరిసినవాళ్ళని సహితం చకితుల్ని చేసే లావణ్యం. ఆ వూరినంతా అవలీలగా గింగుర్లేయించగల సగటు విగ్రహం

పెందుర్తిలో పరీక్షలు రాసి వచ్చిన రోజు.... తొలి రోజు సాయంత్రం బిందెతో అమాంతం సంత బావివద్ద ప్రత్యక్షమైన ఆ అమ్మాయిని చూస్తూ పురూర బిల్డింగు షాపుల్లో సోడాలూ.... డ్రింకులూ సేవించే యాత్రికులేగాక సగటు వర్తకులు ఓ కంట ఆ పగటిచుక్కను గమనిస్తూనే వున్నారు.

అలా నీళ్ళబిందె యెత్తుకుని పదహారు గదులమీంచి పంచాయితీ ఆఫీసు మీదుగా మధ్యవీధి కెళుతుంటే పరిసరాలూ....వాహనాల శబ్దాలూ.... పిట్టల అరుపులూ....పిల్లల ఏడుపులూ సూపర్ హీరోల కూనిరాగాలూ ...అన్నీ ఏకగ్రీవంగా ఓ క్షణం ప్రపంచమంతా విద్యుత్ ఆగిపోయినట్లుగా....ఆగిపోయి తిరిగి ప్రారంభమయ్యాయి.

ఆ వూరు ఆనందవరం. ఆ వరంలో ప్రజలు అంధకారంలోంచి లేచి వెలుగును సందర్శిస్తున్నట్లు అప్పుడప్పుడే డివైడ్ పోలసీలోంచి బయటపడి డెమొక్రసీలోకి అడుగుపెడుతున్నారు. మరి ఆ కాలంలో ఆ వాతావరణమూ అలాంటిదే. చుట్టూ అడివి. తుమ్మ పేకు....డిల్లీఫర్....నాగమల్లి నాగజెముడు....తోపులూ.... తుప్పలూ మధ్య....చిన్నవూరు.

వూరి గురించి. వాళ్ళ మంచి చెడ్డల్ని గురించి యెవరైనా నడుం కట్టుకుని వచ్చి బాగుచేయాలని చూస్తే.. ఏ బోదకాలో లేక కడుపు జబ్బులో వచ్చి. అవి వచ్చీ రాకముందే ఆ ప్రజానీకం చెప్పే కర్ణకఠోరమైన కబుర్లకు వున్న మనసు అసలే దక్కనట్లు మూడురాత్రులు పూర్తిగా గడవకముందే తిరుగుటపా కట్టేవాళ్ళు.

ఇప్పుడు పూర్తిగా వెలుగు నిండింది. వూళ్ళో.... వూరు పరిసరాల్లో.. తెల్ల పచ్చ సంపెంగ.. అనాస పనస.. వేయి వరాలు.. పున్నాగ చేమంతి అడవిమల్లె పూ పొదరిళ్ళు.. పచ్చ అరటి పంపర పనస.. బొప్పాయి.. జీడిమామిడి . రామాఫలం.. సీతాఫలం పచ్చని పాడిపంటల సిరులు విద్యా వివేకం ఐకమత్యం వెల్లివిరిసిన యువజనం ఈ రోజు ఆనందానికీ. హాయికీమహోప శాంతికీ కొడైకెనాల్...కాశ్మీరుల నుండి ప్రజలు ఈ ప్రదేశానికి వచ్చి నివసించాల్సిందే.

అలాంటి పరిస్థితుల్లో వచ్చాడు తను. కోరి మాత్రం కాదు. రావాల్సి ఆ యోగముండి ఆ విధంగా జీవనాధారం కల్పించబడి. విధి నెట్టుకొచ్చీ దైవం చేరదీసీ. అలాకాకపోతే కాలేజీ లేక విద్యాలయాలు వడిలేప్పుడు ఎన్నెన్ని కలలు ఎన్నెన్ని వూహలూ చదివిన చదువు గురించి అందుకోబోయే అర్హత గురించి బ్రతుకు గురించీ భాగస్వామిని గురించీ. ఎలాగో అలా ఆ వూరు వచ్చి వుద్యోగంలో చేరాక ఓ విద్వాంసుడి ఇంట్లో వుండే రోజుల్లో.

కొందరు నేస్తం అన్నారు. కొందరు మేధావి అన్నారు. యూనియన్ వద్దు. యురేనియమ్ వద్దు. పరువీ బాధ్యతలూ వద్దు. నాక్కావలసింది ప్రశాంతమైన వాతావరణం నే భుజించేది సాత్వికాహారం. నే పీల్చేది సుగంధసౌరభ పరిమళం. నే మాట్లాడేది నిజం. ఈ హృదయ స్పందనకీ భవబంధాలకీ సంబంధం లేదంటే నవ్వారు. కొద్ది రోజులు పిచ్చివాణ్ణి చూసినట్లూ చూశారు.

ఏవి ఏమైనా కొన్ని సలహాలు తీసుకున్నారు.

ఇలాంటి వాతావరణం సమయం....సందర్భంలో వసంత శుక్లపక్షమీ చంద్రబింబంలా కోమలి వుదయించాక ఆ వూళ్ళో పరిస్థితులూ క్రమంగా మారసాగాయి.

తన వునికినే గమనించే ఓ ముఠా వుందట. తనకైతే ఉదయం లేచి కాలకృత్యాల అనంతరం కొండలరావు హోటల్లో రెండే రెండు ఇడ్లీ తిని కాఫీ త్రాగాక....ఆఫీసు వేళయ్యే వరకూ కాగితం కలంతో కాలక్షేపం. మళ్ళీ సాయంకాలం ఆఫీసు వదిలాక పూల తోట.... ఘాటు రోడ్డూ....కోవెల పరిసరాలూ అవీ ప్రత్యేకంగా కళ్యాణమంటపంలో అప్పన్న శిల్పి మలచిన రంభా.... ఊర్వశీ, మేనకా నాగకన్యల శిల్పాలూ కప్పస్తంభం. బేడాలో హంసమూలా అక్కడే రామానుజుల వారు గాత్రం చేస్తుంటే హంసలు వచ్చి నాట్యం చేసేవట. రాతిరథం ఉత్తర ద్వారం చంద్రకాంత శిల ఆస్థానం మదన గోపాలస్వామి విగ్రహం భోగమండి గంగుమహారాణి దీపం. ఇవన్నీ తన మనోపేటికలో భక్తి భావాలతో పదిలపర్చుకున్న నిత్య సంచార ప్రదేశాలు.

ఆ రోజెందుకో రూములో వుండటానికి మనస్సంగీకరించలా. వూరు క్రొత్త వూళ్ళోవాళ్ళు క్రొత్త. అయినా ప్రకృతితో సంధానమైన ఈ మేధస్సుకు కోయిలరాగాలూ. పక్షుల అరుపులూ. కొండల శిఖరాలూ. కోనలపచ్చదనాలూ ఏవో సంకేతాలిచ్చి పరామర్శించే ప్రియ బాంధవుల్లా అనిపిస్తాయి.

ఆ రోజు—

వైశాఖ శుద్ధతదియ రాత్రి సుమారు మూడు గంటల ప్రాంతంలో గంగధారలో స్నానం చేసి శక్తి అమ్మ గోడ వద్ద బట్టలు ధరిస్తుంటే అందరిలో వున్నా ఎందుకో పదే పదే చూస్తూ కావాలనే సంచరించినట్లు తన ముందే అటూ ఇటూ రెండుసార్లు తిరిగింది ఆమె.

తెల్లచీర. అదే రంగు జాకెట్టు....తల్లో గులాబీ....సన్నగా

# సరదా జ్యోతి

అవధాన్లు, సుబ్బారావు రోడ్డు ప్రక్కగా నడుస్తున్నారు. సుబ్బారావు దారిలో ఎదురయిన ఒకతనిని చూపిస్తూ, "ఒరే! ఆయనెప్పుడు రైమడిగినా నిమిషాలు, సెకన్లతోసహా చెప్తాడేమిటి? అని అన్నాడు అవధాన్లు.

"ఆయన లెక్కల మేష్టరుగా పనిచేసి రిటైరయిపోయాడ్లే పాపం" అన్నాడు అవధాన్లు.

—బి. మధుసూదనరావు, పెందుర్తి

"మా బాబుకు అమూల్ స్ప్రే వాడుతున్నాం. మీ పాపకేం వాడుతున్నారు?" అంది రాణి, వాణితో.

"మా పాపకు పారిస్ యింటిమేట్ స్ప్రే వాడుతున్నాంలే!" అంది వాణి గర్వంగా.

"ఉద్యోగం వచ్చిందిగా! యింకేం చేస్తావ్ బాబూ?" అంది బాబుతో ఆశాలత. తన కూతుర్ని ఇకనైనా పెళ్ళిచేసుకుంటాడనే ఆశతో.

"ఉద్యోగం చేస్తా!" అన్నాడు బాబు తాపీగా!

—సురేష్ పాల్, చిత్తూరు

ఓ కుర్రాడు పాఠం చదువుతూ తన తండ్రిని అడిగాడు. "నాన్నా....నాన్నా సింహం నోట్లో తల దూర్చడం అంటే ఏమిటి?"

"నేను మీ అమ్మతో కాపురం చెయ్యడం!"

అప్పలతను : ఏమమ్మా! మీ ఆయన ఏడీ! నా కిస్తానన్న డబ్బు ఆడాపైవల్లో పువ్వుల్లో పెట్టిస్తానన్నాడు. కాని నెనొస్తే కన్పించటం లేదు. ఎక్కడకెళ్ళాడు.

ఆమె పువ్వులు కొనుక్కురావటానికి బజారుకెళ్ళారేమో!

—కె. రఘుపతి, సికిందరాబాదు

"ఏం బాబు అడ్మిషన్ కోసం కాన్వెంటు కెళ్ళి గోడకొట్టిన బంతిలా తిరిగొచ్చాదేం- ఇవ్వనన్నాడా హెడ్మాష్టర్?" అడిగాడు వెంకట్రావ్.

"గుడ్ ఫ్రైడే ఏవారం వస్తుంది?" అంటూ అడిగార్రా వాళ్ళు మా బాబును అడ్మిషన్ టెస్ట్‌లో–మీ స్కూలు వద్దూ మీరూ వద్దు అని వచ్చేశాను" అన్నాడు దిగాలుగా సుబ్బారావు.

"ఏవండీ మిల్కాసింగ్‌ని ఎప్పుడన్నా చూశారా?" అన్నాడు గోపీ కుటుంబంతో.

"లేదండీ. చూపిస్తారా?" కుటుంబం.

"దానికేం భాగ్యం. ఓ వంద ఇలాగివ్వండి" అడిగాడు గోపీ దాన్నితీసుకొని. "మిల్కాసింగ్ ఏమిటి? అతని బాబులా పరిగెడతాను చూడండి" అంటూ ఒక్క పరుగున దౌడుతీశాడు గోపీ.

నోరుతెరచుకుని అలా వుండిపోయాడు కుటుంబం.

—కె. రమా ప్రభాకర్, పుంగనూరు

మధ్య వీధి మందారం

తెల్లగా నాజూగ్గా పట్టుకుంటే కందిపోతుందేమో అనిపించేంత సుకుమారంగా వున్న ఆమె అందరిలో ఓ ప్రత్యేకత సంతరించుకుని సంచరిస్తుంటే.... వద్దంటూనే వకటీ రెండుసార్లు మసక వెలుగులో కళ్ళు కలిశాక మెరిసిన వెలుగులో స్పందించిన హృదయభావం అంతకుముందు తెలీని ఆనందానికి గురి చేసింది.

మళ్ళీ కోవెలలో—

చందన విసర్జనం చేశాక.... తొలిసారిగా అందిన దైవ దర్శనం. తెల్లని శ్వేతవరాహరూపంలో మల్లెపువ్వులా నిలిచి వున్న శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి నిజరూపదర్శనం చేసుకుని వచ్చి ధ్వజస్తంభం మెట్లుమీద కూర్చుంటే అక్కడికి ఎదురుగ్గా వున్న ప్రసాదాల సెంటరు మెట్లుమీద ఆమె. అదే చూపు అదే భావం. అదే అణకువ.... కదలిక.

ఆ రోజు పుణ్యదినం.... శుభనక్షత్రాన చూసిన యీ కళ్ళ కవాటాల్లో వెలిగింది ఆ చిరుదీపం.

రాత్రి నిద్రరాక.... పగలు తిండి సహించక వకటే ఆలోచన్లు. వారం తర్వాత మళ్ళీ ఆమె కన్పించింది.. భాగ్యలక్ష్మీ.... కుమారీ మధ్య నడుస్తూ భైరవ గేటుముందు నించి వస్తోంది. హఠాత్తుగా నిలిచిన కాళ్ళు వణికే చేతులతో చేతిలోని బ్యాగును అటూ ఇటూ తిప్పుతూ వేటగాడ్ని చూసి దారులు వెదికే లేడిపిల్లలా బెదురు బెదురు చూపులతో తనకు అల్లంత దూరంలోంచి వాళ్ళతో బాటే నడిచి వెళ్ళి బస్సెక్కింది.

క్షణం మెరిసిన వెలుగు కరువై ప్రశాంతమైన వాతావరణంలో వర్షధారలు ప్రత్యక్షమైనట్లు ఈ కళ్ళల్లో నీటి పొరలు.

వూరంతా ఏకమై తనని పంపించివేయాలని చూశారట. తర్వాత కొద్ది రోజుల్లో పరోక్షంగా "వెళ్ళిపో" అన్నారు.

ఎందుకెళ్ళాలి....? వెళ్ళడానికి రాలేదు తను. అదే మాట అన్నాడు వాళ్ళతో.

"ఎందుకెళ్ళాలా.... కన్నందుకు. విద్యా బుద్ధులు నేర్పించినందుకు నీ కన్నవాళ్ళు బావురుమని ఏడవకుండా వుండేందుకు.... పుట్టినవూరు పెరిగిన పరిసరాలూ నీ విషయం మరచిపోకుండా వుండేందుకు.... అందుకెళ్ళరా. ఏ మాత్రం బ్రతుకుమీద ఆశ వున్నా.... వెళ్ళిపో."

"చచ్చినా వెళ్ళను.... నాకు బ్రతుకుమీద ఆశలేదు."

అని తీవ్రిగా సమాధానం ఇచ్చాడు.

"వీడి ధైర్యమేమిటి.... పొగరేమిటి.... వెనకాల బలగం ఏమిటి" ఇవీ ... అంచనాలు.

ఆ రోజు అమ్మవారి గుడిముందుకొచ్చింది తిరువీధి డోలోత్సవం. డోలోత్సవానికి సాక్షాత్తూ హరి.. శ్రీ సింహగిరి దిగి బయల్దేరి వచ్చి అమ్మవారి గుడిముందు వేచివుంటాడు పెండ్లి కుమార్తెను అడగటానికి. ఈ ఉత్సవానికి అటు వేపగుంట.. పెందుర్తి పెదముషిడివాడా.. పధ్నాలుగు పల్లెల జనం తండోపతండాలుగా వస్తారు చూడ్డానికి. ఇసుకేస్తే రాలని జనం. ఆ జనం మధ్య తనూ.. రాధాకృష్ణ.. సీతారామాచార్యుల మంత్రోచ్చారణ.. ఎంత వీనుల విందుగా వుంటుందీ.. తన్మయత్వంలో ఓలలాడిస్తుందీ. దైవత్వానికీ, మానవత్వానికీ మధ్య భక్తిభావాలు పరావర్తనం చేసే ఆ నాదస్వర మాధుర్యం.

"మీ గురించి చాలా విన్నాను. క్షమించి పారిపోకండి. మీకసలే భయం ఎక్కువట" వులిక్కిపడి చూశాడు. ఆకాశవాణి కాదు ఆమె... ఆమె ... భరించలేని ఆనందం ప్రక్కనే రెండు చేతులెత్తి దేవుడ్ని ప్రార్థిస్తోంది.

అంతలోనే అనుమానం. తననేనా అనే సందేహంవీడీవీడక ముందే చేతిలో అరటిపండు సగం తుంచి తనచేతిలో పెట్టింది.

అలా తనను ఆమె ఆమెను తనూ చూస్తూ తిరువీధిలో తిరుగుతూ తిరువీధి మధ్యవీధికొచ్చాక వచ్చిన ఆమె ఇంట్లోకి చెంగున గెంతి క్షణంలో హారతి పళ్ళెంతో బయటికొచ్చింది. ఆ ఇంటి ముందు రంగు రంగుల ధృవ నక్షత్రం చుట్టూ మందారపువ్వులు నింగినీ ప్రకృతినీ ఆ ముంగిలికి దించినట్లున్న ఆ ముగ్గు జనాన్ని యెంతో ఆకర్షించింది.

"మీకు భక్తి ఎక్కువలా వుంది.... దేవుడి కోసం ఎంత శ్రద్ధ వహించారు" ఎన్నో మాటలు గొంతు కవాటాల్లోంచి రాలేక మిగిలిపోగా వెలువడిన వకే వక్క వాక్యం. అలా కలిశాయి కోమలితో మాటలు.

రోజుకి వక్కసారైనా తనను చూడనిదే.... తన మాట విననిదే వుండలేననేది. ఆఫీసుకు వచ్చి పైపు సెక్షన్‌లో వేచి వుండేది. పూల తోటలో.... సంత బావివద్ద.... బుధవారం సంతలో.... శంకరా థియేటర్ వద్ద.... యెన్నో మాటలు.... ఊసులు.

అలాంటి పరిస్థితుల్లో ముందుకి వచ్చింది కోమలి తల్లి సుబ్బులు—

"అమ్మాయిని ఆఫీసు చుట్టూ తిప్పేవరకూ వచ్చావా.... అదెవరో తెలిసే సంచరిస్తున్నావా" నిలదీసినట్లు సింహాలదేవిడీ ముందు దారికి అడ్డంగా నిలుచుంది. ఏమనాలి.... ఏమి చెప్పాలీ పట్ట పగలు పట్లిగ్గా ముక్కూ మొహం తెలీని స్త్రీ నిలదీసినట్లు వ్యవహరిస్తే. సిగ్గుతో తలొంచుకొని తప్పుకొనిరావటం మినహా మరేమీ చేయలేకపోయాడు.

అదే రాత్రి—

సమయం ఎనిమిది దాటింది. "కోయిలమ్మ కూయనన్నదీ" ప్రక్కింటి రేడియోలోంచి కమ్మని పాట. తన్మయత్వంతో పాట వింటూ మంచమ్మీద పడుకుంటే తలుపు నెట్టుకుని లోపలికొచ్చింది అలా అమాంతం వూహించని విధంగా తన రూములోకి వచ్చిన కోమల్ని చూశాక మతిపోయినంత పనైంది!

వచ్చి మంచంమీద తన ప్రక్కగా కూర్చుంటూ పరిసర ప్రభావాన్ని విస్మరించినట్లున్న కోమలి నాచురంగు చీర అదే రంగు జాకెట్టు చీకట్లో మెరిసిపోతూన్న కెంపులా మెల్లిగా రెండు చేతులూ దాచి తన తలను చేతుల్లోకి తీసుకుని గుండెలకేసి వత్తుకుంటూ ఏవేవో గొణిగింది. అకస్మాత్తుగా దాడి చేసిన తుమ్మెదల దండు ఝుంకారంలా వున్న ఆమె శ్వాసలు తనలో భయం. ఆశ్చర్యాన్ని కలిగించాయి. అంతలోనే క్రితం రోజు ఆఫీసులో బి. ఎస్. సూర్యనారాయణ అన్న మాటలు గుర్తుకొచ్చాయి.

"అర్హతలు తెలుసుకుని స్నేహం చెయ్యండి. ఆమెతో మైత్రి మీకు అనర్థానికే" అంటే అర్థం కానట్లు చూశాడు తను.

"వేళకాని వేళ ఇలా రావటం .... వచ్చినా యిలాంటి తొందరపాటు హర్షించదగ్గ విషయంకాదు.

"నీవూ నేనూ కలిసి చేసేది ఏదైనా మంచిదే. 'శ్రీ' చచ్చినా యీ వూరొదిలి వెళ్ళను.... నాకు బ్రతుకుమీదే ఆశలేదు. అన్నమాటలకు నే నెంతగానో పొంగిపోయాను.... యీ విధంగా నన్ను నేను అర్పించుకుంటున్నాను...."

అంటూ అర్థిస్తున్నట్లు చూసింది. ఆ చూపుల్లో ఏవో కోర్కెలు.... ఆమె ఆలోచనలు అనుభూతులను ఆశిస్తున్నాయి. కానీ తన జీవనం నీతీ నిజాయితీగా సాగిపోయే యీ జీవన గమనానికి అనుకోని యీ సమస్య గొడ్డలి పెట్టులా అనిపించింది.

"మీరు వెళ్ళండి ఇలా రావటం ఇలా సంచరించటం నాకు నచ్చదు. అంటే క్షణం నిశ్చింతగా చూసి లేచి చీర సర్దుకుని చేతులతో తలను సవరించుకుని ఒక్కసారి నిండుగా చూసి వెళ్ళిపోయింది కోమలి.

తన గుండెల మీంచి పెద్దబరువు దిగిపోయినట్లు హాయిగా వూపిరి పీల్చుకున్నాడు. అదీ కథ.

* * *

ఆ తర్వాత—

తెల్లవారింది. సూర్యుడు చీకటి తెరల్ని చీల్చుకుని చైతన్యాన్ని పంచుకుపోతున్నాడు. "శ్రీహరి కోమల్ని లేపుకుపోయాడు.... కాదు ఆవిడే వీడ్ని లేపుకుపోయింది." ఇదీ గోల. వూరి మధ్య రామాలయం ముందు మహాసభ జరుగుతుంది. చుట్టు ప్రక్కల ప్రదేశాలు చాలా సందడిగా వున్నాయి. ప్రఖ్యాత వ్యవహారవేత్త మహానుభావుడు. కాముడి అధ్వర్యంలో సభారంభమైంది.

పోయారు.... ఇద్దరూ లేచిపోయారు. అట్టే దూరం పోలేదు. కనుక అందరూ నలుగురూ నాలుగు వేపుల వెళ్తే త్వరగా దొరకొచ్చు.

అంచేత ముందు నలుగురూ నాలుగు వేపులా వెళ్ళండి. పట్నం కబురు పంపండి వేపగుంట పెట్రోలుబంకు మేదరమెట్ట నారాయణాచార్యులు తోపు క్షుణ్ణంగా వెతకండి.

అందరి ఆమోదంమీద కొందరు కొన్ని వేపులకూ, కొందరు కాముడి ఇల్లు వెతకటానికీ ఇంకొందరు శ్రీహరి గది వెతకటానికీ వెళ్ళేరు.

అలా ఆ రాత్రి కోమలివచ్చి వెళ్ళాక ఏ భావమూలేని కల్మషంలేని మనసుతో ఆమెరాకనుగురించి తనపై వ్యక్తపరచిన అనురాగం గురించీ కమ్మని కలలుకంటూ పడుకున్న శ్రీ హరి రూములో అర్ధరాత్రివేళ నాలుగు ఆకారాలు మిలిటరీ సోల్జర్సు నడిచినట్టు నడుస్తూ వచ్చి ప్రవేశించాయి.

ఆ సమయంలో నిండుపున్నమి వెన్నెల్లో దూరంగా వూరంతా వెండిదుప్పటి కప్పుకున్నట్లుంది.

చల్లని పుష్కరిణిలో తన అందాన్ని తానే చూసుకుని దోబూచులాడుకుంటున్నాడు చంద్రుడు.

చందమామలా చల్లగా నిద్రిస్తున్న ఆ వదనంలో వుత్తేజం.. వూపిరిలో వుల్లాసం వున్నాయి.

చిరకాలంలో కలిగిన చిరస్మరణీయానుభూతులకు అర్థం తెలిసిన రాత్రి అది.

కాలం దాటని కథ

## టిఫెన్

అప్పారావు పూర్తిపేరు ఆసుల అప్పారావు. అయితేటక్కనక్కలా సన్నంగా చప్పిడి దవడలు లోతుకుపోయిన కళ్ళు. నీరసంగా కనిపిస్తాడనే అతని స్నేహితులు అస్థిపంజరం అప్పారావని పిలుస్తారు. మనిషిని చూస్తే కుస్తీ చేసి పది రోజులు లంఘణాలు చేసినట్లు కనిపిస్తాడు. మామగారి ధర్మమా అని పోలీస్‌డిపార్ట్‌మెంటులో రైటర్ ఉద్యోగం దొరికింది. పైసా కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకున్నందుకు నష్టపోలేదనుకున్నాడు కాని జీతం మరీ తక్కువవనగానేనీరసించిపోయాడు. 'జీతంతో ఏం నిమిత్తమయ్యా. పైన బాగా దొరుకుతుంది కదా!' అన్న మామగారి మాటలు విని కాస్త స్థిమితపడ్డాడు. టూటౌన్ స్టేషన్‌లో పోస్టింగ్ వచ్చింది. మంచి బిజీ సెంటర్. ఎంతో ఆనందపడిపోయాడు. చేరిన పది రోజుల వరకూ పిరికితనంతో చెయ్యి చాచడానికి భయపడ్డాడు. అయితే స్టేషన్‌లో మిగిలిన స్టాఫ్ అంతా జేబులు నింపుకుపోతుంటే చాలా బాధ కలిగేది. ఇంక లాభం లేదనుకుని ఆ రోజు ఉదయం నిశ్చయించుకున్నాడు ఏమైనాసరే ప్రారంభోత్సవం చెయ్యడానికి.

పన్నెండు గంటలైనా ఏ కేసు తగలకపోయేసరికి చికాకు వేసింది. బీడీ అంటించి కళ్ళు మూసుకుని గట్టిగా ఒక్క దమ్ము లాగి కళ్ళు తెరిచేసరికి ఎదురుగా కానిస్టేబుల్ వెంకటసామి అతని ప్రక్కన వంగి వంగి దణ్ణం పెడుతున్న వ్యక్తిని చూసి ఒక చిన్న చిరునవ్వు విసిరాడు. ఏమిటి కథ అన్నట్లు. 'ఓవర్ స్పీడింగ్. ఎర్ర సిగ్నల్‌ని కాదని ముందుకు దూసుకుపోయినందుకు బుక్ చెయ్" అన్నాడు వెంకటసామి. 'ఎంత జరిమానా పడుతుందో తెలుసా?' అన్నాడు డ్రయివర్ వేపు తిరిగి అప్పారావు. "బాబ్బాబు కాస్త మనసుపెట్టి కనికరించండి. పిల్లలుకలవాడిని-యీ పది రూపాయిలు తీసుకుని వదిలేయండి' అన్నాడు డ్రయివర్

"అలా కూర్చో- నాకు లంచాలు తినే అలవాటు లేదు" అన్నాడు అప్పారావు.

"కాకపోతే యింకో అయిదువేసుకోండి" నసిగాడు డ్రయివర్.

"ఛీ ఛీ నీ దగ్గర డబ్బు తీసుకుంటానా అలా నీరసంగా వున్నావేమిటి. ఏం తినలేదా! నాతో రా ప్రక్కనున్న హోటల్‌కి వెళ్ళి టిఫిన్ చేసి వద్దాం" అన్నాడు అప్పారావు

డ్రయివర్‌కి ఏనుగంత బలం వచ్చింది.

ఇద్దరూ కలిసి ఎదురుగా వున్న మిలిటరీ హోటల్లోకి ప్రవేశించారు. డ్రయివర్ కాఫీ త్రాగి బీడీ కాల్చుకుందుకు పైకి వెళ్ళి యిరవై నిమిషాల తరువాత లోపలికి వచ్చాడు. పోలీసు డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఎవరైనా యింకొకరితో హోటల్‌కి వస్తే బిల్లు ఎవరికివ్వాలో తెల్సిన సర్వరు బిల్లు డ్రయివర్ చేతిలో పెట్టాడు. పార్సిల్ అప్పారావుకి అందించాడు బిల్లు చూసిన డ్రయివర్‌కి మతిపోయింది. ఏభై ఎనిమిది రూపాయలు—చికెన్ బిరియాని, ఫిష్‌కర్రీ, మటన్ పలావ్—తినడమే కాకుండా ఇంటికిపార్సిల్ కూడా. వెంకటసామికి యిరవై రూపాయలు పడేస్తే బాగుండేదిఅనుకున్నాడు డ్రయివర్.

—ఒ. ఆర్. కె. రావ్

## మధ్యవీధి మందారం

అదే సమయాన మధ్య వీధి ఒక ఇంట్లో కెవ్వుమన్న అరుపు వెన్నెల్లో కలిసిపోయి కొండల్లో ప్రతిధ్వనించి....పుష్కరిణిలో కన్నీటిగా కరిగిపోయి జలజలా ప్రవహించిందే తప్ప ఆ ధ్వనికి ప్రతిధ్వని లేదు.

అదే వూరు....అదే గాలి....అదే వెలుగూ అదే చీకటీ అవే తోటలూ. అవే బాటలూ....ఎన్నో అడుగులు నిత్యం సంచరిస్తున్నాయి. ఆ అడుగుల పుణ్య పాపాల స్పర్శకు అలవడిన ధాత్రి పై నిన్న సంచరించిన రెండు అనురాగ హృదయాల తాలూకు నాలుగు పాదాల గుర్తులు ప్రతి రేణువులో పదిలంగా యుగయుగాలూ నిలిచిపోవాలని ఆశిస్తూ సెలవు.









### గోదావరీ సంగమము

గోదావరి జాలిగుండె గూడులు
కదిలి
పొదుకిన్నెర కెదురుపోయీ
లోదిగులు తరగ చేదోయీ
అదరముచే వామె వదిమి
కౌగిట బూవి
ఏది నీ మొగము నా తల్లీ
నీ దిగులు విడమూను చెల్లీ
గోదావరి పేద గుండె లోతులు
కలగి
రా దగ్గరకు రమ్మ తల్లీ
పొదువే నా ముద్దు చెల్లీ
రాదగని కష్టాలరాశి మ్రగ్గితివక్క
నీదు వతి శిలరూపు పొందీ
ఓ దేవవాగుగా చిందీ.

(విశ్వనాథ 'కిన్నెరసాని' పాటలనుండి)

MANGALA GOURI MANIKONDA

Real Estate Sales Representative

FOR YOUR EVERY REAL ESTATE NEED

- o Buying a home
- o Selling a home
- o Commercial and Investment property
- o Relocation assistance

CONTACT ME AT (201)-297-7422 (Res)
(201)-297-1800 (off)

**You have a friend**



**FOR YOUR EVERY BANKING NEED**

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

**STATE BANK OF INDIA**

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
* OUR SPECIALITY – BANKING BY MAIL *

KNOW THY ROOTS

17. Medak District:

Area: 9,685 sq.km. Population: 1,827,588
Location: Longitude $17^{o}27'-18^{o}19'$; Latitude $77^{o}28'-79^{o}10'$.
Rivers: Manjira, Koodleru-tributaries to Godavari
Literacy: Junior Colleges: Govt. Boys 5 Girls 1: Degree Colleges: Govt. 2 (?)
Towns & Population: Siddipet 42,753, Sangareddi 31,353, Zaheerabad 28,954, Medak 28,591, Cherla 72,620, Cherla Municipal outer limits 23,362, Andol 17,174, Sankarampeta 5,137, Patemcheru 11,973, Narayankhed 8,588
Power: 183,037 Kw.
Hospitals: Hospitals 10, Dispensaries 4, Primary Health Centers 15; Indian Medicine 50; Unani 6, Homeopathy 3.
Industries: Small Scale 626; Heavy to Medium 35. Capital: Rs.1200,000,000
Food Production: 396,000 tons
Specialities: ICRISAT in Patemcheru, Kondapuram archaeological museum, Largest church in which 5000 people can worship at a time.

18. Rangareddy District:

Area: 4,695 sq.km. Population: 1,579,862
Location: Longitude Not listed
Rivers: Musi and its tributary Easi
Literacy: Junior colleges Govt. 8 Private: Boys 7, Girls 2; Degree Colleges Private 2.
Towns & Population: Shamsabad 10,796; Vikarabad 20,734; Tandur 32,448; Ghatkesar 9,779; Budvel 7,877; Malkajgiri 65,321; Qutubullapur 23,796; Alwal 21,172; Fatehnagar 20,910; Kapra 15,366; Balanagar 14,928; Kukatpalli 9,445; Matchabolaram 8,424; Yaprala 6,934; Moosapet 6,107; Bowenpalli 2,629; Uppakhalsa 15,257; Ramantpur Khalsa 12,245; Saroornagar 7,862; Kowkur 2,556.
Power: 136,604 Kw.
Hospitals: Hospitals 13, Dispensaries 2, Primary Health Centers 9; Unani 12; Homeopathy 3; Indian Medicine 35.
Industries: Small Scale 902; Heavy to Medium 42. Capital 1620,000,000 Rupees.
Food Production: 197,000 tons.
Specialities: Most of the industries around Hyderabad. Marble industry at Shabad, Gandipet reservoir, Agriculture college at Rajendranagar, Kesaragutta Temple- Capital of Vishnukundinas.

" From Andhra Pradesh Varshika Darshini - 1982-83."

KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

565-2230
565-2118

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK

Krishna M. Vempaty
ATTORNEY AND COUNSELLOR AT LAW

All legal services including Discrimination, Real Estate, Wills, Estates, Accidents, Family Law & Immigration

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# మా ఇండియా ప్రయాణం - డా. భావరాజు పరబ్రహ్మమూర్తి

PARSIPPANY, NEW JERSEY

ఒక శనివారం నాడు ప్రొద్దున్నే నేను మంచి కలలో ఉన్నానని భావిస్తూ మా ఆవిడ, "ఏమండీ - ఇండియా వెళ్దామా" అంది. పరాకుగా "ఊ" అనబోయి, తుళ్ళిపడి, "ఆ - ఏమిటీ సంగతి?" అనడిగాను. సాధారణంగా శనివారం ప్రొద్దున ఏ వస్తువులో కొందామనో, ఎవరింటికో వెళ్దామనో అనడం మామూలు. ఈరోజున ఆ కార్యక్రమాలు లేవనుకుంటా. "రెండేళ్ళైగా అయింది వెళ్ళి. సగటున మూడు సంవత్సరాలు, నాలుగో, ఐదో అయితే యింకా మంచిది అని రాజీకి వచ్చాంగా ఈమధ్యనే" అన్నాను. "మొన్న రావుగారి కుటుంబం వెళ్ళడం విని మనం కూడా వెళ్ళాలనిపించింది. అదీగాక మా అమ్మ రాస్తోంది కూడా. చూడాలని వుందని," అంది. "మీ అమ్మ రెండేళ్ళక్రితం ఇండియా వెళ్ళివచ్చిన వారం రోజుల నుంచీ అలాగే రాస్తోంది" అని పైకి అనబోయి లోపలే అనుకుని, "ఆలోచిద్దాం. నిశ్చయం చేసుకునేదాకా ఎవరితోనూ అనకు," అన్నాను.

మూడు వారాల తరువాత ఇండియాలో ఉన్న ఒక దూరపు చుట్టం దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. "మీరు వస్తున్నారని తెలిసింది. ఒక THREE-IN-ONE తీసికొని వస్తే సంతోషం. DUTY పడదని తెలుస్తాను" అని. కొంచెం ఆశ్చర్యం, బోలెడు కోపంతో మా ఆవిడని ఆ చుట్టానికి ఎల్లా తెలిసింది అనడిగాను. "ఒక దగ్గరి స్నేహితురాలితో మామూలుగా అంటే, ఆవిడ మరెవరితోనో నిజంగా అంటే, ఆవిడ ఇండియాలో ఎవరికో ఉత్తరం వ్రాస్తే ........"

కొద్దిరోజులలో చాలా ఉత్తరాలు వచ్చాయి ఇండియా నుంచి. మేము కొనవలసిన వస్తువులు చాలానే అయాయి, CASSETTE RECORDER, CAMERA, LED WATCH, దుగడాలు, చీరలు, మొదలైనవి. ఈ వస్తువులన్నిటికి DUTY ఎంత పడుతుందో! మన ప్రభుత్వము వారికి సుంకం చెల్లించ నక్కరలేకుండా పట్టుక వెళ్ళవలసిన వస్తువు ఒక ఖాళీ SUIT-CASE మాత్రమే.

ఇంకా పూర్తిగా ఇండియా వెళ్ళడం గురించి నిశ్చయం చేసుకోకుండానే మా ఆవిడ తను కొందామనుకున్న వస్తువులు (అది మరొక పెద్దలిస్టు) కొనడం మొదలుపెట్టింది. వస్తువులన్నీ కొనడం అయాక వెళ్దామా, లేదా అని తర్కించడంలో అర్థం కనిపించక ఒకరోజున టిక్కెట్లు కొనేశాం. ఒక మిత్రుడు మీరు టిక్కెట్లు ఎంతకు కొన్నారని అడిగి, జవాబు విని "అబ్బే! అంత అనవసరం. నామిత్రుడి దగ్గిర కొంటే ఇంకా తక్కువకి దొరికేవి," అన్నాడు జాలిగా.

ఎల్లాగో వెళ్తున్నాం కదా అని పెళ్ళికాని ఒక తమ్ముణ్ణి, ఒక బావమరిదిని మేము యిండియాలో ఉండే కొద్దిరోజులలోనే పెళ్ళి చేసుకోవడానికి ప్రయత్నించమన్నాం. (ఆ బావమరిది మరో ఆరు నెలలు ఆగితే మా ఆవిడ మళ్ళీ ప్రయాణం అవుతుందని భయం.) మా అదృష్టవశాత్తు ఆ బావమరిది పెళ్ళి నిశ్చయం అయింది.

వాల్తేరు వస్తున్నానని తెలిసి ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసరు నేను ఇక్కడ చేసే ఘనకార్యాల గురించి ఒక ప్రసంగం ఇవ్వమన్నారు. అదే బాగానే వుందనుకున్నాను.

ఏదో మొదట్లో ఖర్చు, శ్రమ అనుకున్నా ఇండియా వెళ్ళి, తల్లితండ్రులతోనూ, ఎందరో బంధువులు, మిత్రులతోనూ కొన్ని రోజులు గడిపాక, కొన్ని తెలుగు సినిమాలు చూశాక, మనం చిన్నప్పుడు తిరిగిన వీధుల్లో తిరిగాక, హోటల్లో మసాలా దోసె, బొజులో పిడతక్రింద పప్పు తిన్నాక, ఒకటి రెండు పెళ్ళిళ్ళ హడావిళ్ళు అనుభవించాక చాలా సంతృప్తి కలుగుతుంది. అందులో మా ఆవిడ పూర్తిగా నాలుగు నెలలు వుండి ఇంకా ఉండాలని ఉందంటుంది, ఈ మొగుడు ఒంటరిగా ఇక్కడ తంటాలు పడుతూండగా (మరీ మా ఆవిడ ఏమన్నా అనుకుంటుందని కానీ, నిజానికి అంత కష్టపడలేదు. ప్రతి శని, ఆదివారాలు ఎవరో ఒకరు భోజనానికి పిలిచేవారు. పిల్లలు లేక పోవడం వలన ఇంట్లో ఎక్కడ పెట్టిన వస్తువులు అక్కడే వుండేవి. TV, సినిమాలు పుస్తకాల వలన కాలం గడిచిపోయె

ఇండియాలో మనని VIP లాగా చూస్తారు, సంతోషిస్తారు కొందరు. అందని ద్రాక్షపళ్ళ సామెత గుర్తు చేస్తారు మరికొందరు. మనం మరీ నిరాడంబరంగా వుంటే నచ్చదు కొందరికి, మరీ ఆడంబరం నచ్చదు మరికొందరికి. మన పిల్లలు ఇంగ్లీషు మాట్లాడడం విని ముచ్చటపడతారు కొందరు. వాళ్ళకి తెలుగు అసలు రాదా అని కొందరు ముక్కు మీద వేలేసుకుంటారు.

"మీ దేశంలో అసలు ఆడ, మగకి భేదం లేదట కదోయ్!" అనడిగారొకాయన. ఏ సందర్భంలో ఆ విధంగా అడిగారో అర్థంగాక ఒక వెకిలి నవ్వు నవ్వి ఊరుకున్నాను.

"ఏమిటోయ్, మీరక్కడ స్థిర పడి పోయారా? ఇంక తిరిగి రారేమిటి?" అలాంటి నిష్కపటమైన ప్రశ్నకి జవాబు చెప్పటం కష్టం.

"మా ఆయన కూడా అక్కడికి వద్దామని అనుకున్నారు. కానీ, మాకు ఇండియా వదిలి రావడం ఇష్టం లేదు." మంచిదే. రాజకీయనాయకులు అంటూండే BRAIN-DRAIN కొంచెం తగ్గుతుంది.

"SECOND-CLASS CITIZENS లాగ ఎందుకండీ అక్కడుండటం?" వాదించకుండా చిరునవ్వు నవ్వి ఊరుకున్నాను.

"మా వాడికి కూడా ఏమన్నా ఉద్యోగమో, ఏ కాలేజీలోనో సీటో చూసిపెట్టకూడదూ?" మనం ఉత్త ఇంజనీరు అయినా చీఫ్ ఇంజనీరు హోదా ఇస్తూ, అల్లా అడిగితే ఉబ్బి తబ్బిబ్బవండి కానీ వాగ్దానాలివ్వకండి.

ఒక మిత్రుడి ముని అమ్మమ్మగారు అతను, భార్య ఇండియాలో చెయ్యవలసిన వ్రతాలన్నీ చెప్పిందట. ఇక్కడ తిన్నవాటికి, త్రాగినవాటికి ప్రాయశ్చిత్తం అని. కొద్ది వారాలలో వెళ్ళిపోతున్నాం కదా తిరిగి, రిటైర్ అయ్యాక ఇండియా వచ్చేసి అవన్నీ చేసుకుంటాం అన్నాడట. నేనిల్లా అన్నానని మాత్రం చెప్పకండి.

మా వాల్తేరులో మా యింటి ఆస్థాన మంగలి అన్నది ఎప్పటికీ మర్చిపోలేను: "ఏం బాబూ! అక్కడ రారతే క్షౌరం చేస్తారా మీకు. లేక మనోళ్ళుంటారా?"

==

శ్లో. వేదమూల మిదం జ్ఞానం భార్యామూలమిదం గృహం।
కృషిమూల మిదంధాన్యం ధనమూల మిదంజగత్ ॥

తా. జ్ఞానమునకు వేదమే మూలము, గృహమునకు సతియే మూలము, ధాన్యమునకు కృషియే మూలము, జగత్తునకు ధనమే మూలము.

శ్లో. శిలాస్థగంధ లేపశ్చ మార్జాలోచ్ఛిష్ట భోజనం।
ప్రతిబింబే తుణంనీరే శక్రస్యాపి శ్రియంహరేత్ ॥

తా. రాతిమీద బెట్టిన గంధము పూసికొనుట, పిల్లి తాకిన అన్నమును భుజించుట, నీళ్ళలో నీడ చూచుకొనుట ఈ పనులు ఇంద్రునికైనను ఐశ్వర్యము పోగొట్టును.

# త్యాగరాజ సంకీర్తనలు - వివరణ

— శ్రీ కొంపెల్ల సత్యరామప్రసాద్

కోకిలధ్వని రాగము - ఆదితాళము (హరికాంభోజి రాగజన్యము)

పల్లవి ॥ కొనియాడే నా యెడ వెలకుకొని ఆదేవు సుమీరామ నిను ॥కొని॥

అనుపల్లవి ॥ అనయము నీ సొగసును కని పొంగుచు అంతరమున అతి ప్రేమతో నిను ॥కొని॥

చరణం ॥ వింత వింత మతములలో చొరబడి వెతచెందలేదను నీ మనసును
ఇంత తెలిసి త్యాగరాజ సన్నుత ఏ వేళను నీ శుభ చరితంబును ॥కొని॥

"శ్రీరామా! నిన్ను పొగడే నాకు వెలకట్టి నాతో ఆటలాడుతున్నావు. ఇది నీకు న్యాయమా? ఎలవేళలా నీ అందాన్ని చూసి ఆనందంతో పొంగిపోతూ మనస్సునిండా ప్రేమ నింపుకుంటూ నిన్ను కీర్తించడమే నేను కోరుకునేది.

వేరే మతాల్లో చేరి బాధ పడలేనని నీకు తెలుసు. శుభప్రదమైన నీ కథను పదేపదే పాడుకునే వాణ్ని. ఇంత తెలిసీ నన్ను ఏడిపించడం న్యాయంకాదు" అనే ఆర్తి ఈ కృతిలో ఉంది.

'కొని', 'ఆడు' అనే రెండు క్రియలు కలిసి శబ్ద పల్లవమై కొనియాడు అనే క్రొత్త క్రియ ఏర్పడుతుంది. 'కొనియాడు' క్రియను విడగొట్టి వేరే అర్థంలో ప్రయోగించడంలోనే ఉంది సొగసు.

మధ్యమావతీ రాగము - రూపకతాళము

పల్లవి ॥ అలక లల్లలాడగగని ఆ రాణ్మని ఎంత పొంగెనో ॥అలక॥

అనుపల్లవి ॥ చెలువు మీరగను మారీచుని మదమణచే వేళ ॥అలక॥

చరణం ॥ ముని కనుసైగ తెలిసి శివ ధనువును విరిచే సమయ
మున త్యాగరాజ వినుతుని మోమున రంజిల్లు ॥అలక॥

రాముడు కారణజన్ముడు సీతాకల్యాణం నాటికి అతనిది "నూనూగు మీసాల నూత్నయవ్వనము". రాజకుమారుడు కాబట్టి గిరజాల జుట్టుంది. అది (అలకలు) మరింత కదిలి చూపరులకు మనోజ్ఞంగా ఉండడం సహజం. రాజఋషి (రాణ్మని) అయిన విశ్వామిత్రుడు దశరథుణ్ణి ఒప్పించి రాక్షస సంహారం కోసం. ఆ తరువాత సీతను అతడికిచ్చి పెళ్ళి చేయడం కోసం తనతో తీసుకొని వెళ్ళాడు. ఆ అందాల రాముడు తనతో రావడమే ఎంతో అదృష్టంగా భావించాడు విశ్వామిత్రుడు.

క్షత్రియుడికి నైజలక్షణం వీరం. తాటకిని సంహరించినపుడు. మారీచుని వేయి ఆమడల దూరానికి విసిరేసినప్పుడు, విశ్వామిత్రుని ఆజ్ఞను అనుసరించి శివుని విల్లును ఎక్కుపెట్టడంలోను తన శౌర్య ప్రతాపాలను ఎంతో గొప్పగా ప్రదర్శించాడు రాముడు. ఆ సందర్భంలో అతడి ముంగురులు అల్లలాడాయి. "అటువంటి సమయంలో వాటి కదలికవలన వన్నెహెచ్చిన ఆతడి ముఖాన్ని చూడటానికి ఎంతో పుణ్యం చేసుకుని ఉండాలి. ఆ అదృష్టానికి విశ్వామిత్ర మహర్షి ఎంత పొంగిపోయి ఉంటాడో కదా! అని మురిసిపోతున్నాడు త్యాగరాజు.

కళ్ళకు కట్టివస్తున్న ఈ ఊహా చిత్రాన్ని ఊహించు కోగలిగినవాళ్ళు ఇంకా ఆనందించడం ఖాయం.

# మందార మకరందాలు

పలికెడిది భాగవతమఁట;
పలికించువిభుండు రామభద్రుం డఁట; నేఁ
బలికిన భవహర మగునఁట;
పలికెద వేఱొండుగాథఁ బలుకఁగనేలా?

ఏదైనా ఒక విష్ణుకథ వ్రాయాలని కుతూహలంతో ఉన్నాడు పోతన్న. అప్పుడు కలలాంటి మెలకువలో కన్నెదుట నిలిచినాడు రామన్న. భాగవతం తెలుగుచేస్తే భవ బంధాలు తెగుతా యని ఆనతిచ్చినాడు. పోతన్నకు అనుకున్నవస్తువు దొరికింది. కథేమో మహాభాగవతం. ఫలమేమో భవబంధవిమోచనం. విప్పారిన కనులతో వెరగువడ్డమనసుతో అనుకున్నాడు - పలికేది భాగవత మనీ, పలికించేశక్తి స్వీయం కాదు దివ్యమనీ; పలికితే కలిగే ఫలం తాను మొట్టమొదట ఆశించిన కైవల్యమని. ఇంతకు మించిన సాఫల్యం ఏముంది? ఇంతకు మించిన కథ మరేముంది?

పండి మగ్గిన వ్యాస భాగవత ఫలం పోతన్నవంటి తెలుగుచిలుకలకు లభించడం దైవనియోగం. ఆంధ్రరసికుల అదృష్టయోగం!

వేదకల్పవృక్షవిగళితమై శుక
ముఖసుధాద్రవమున మొనసియున్న
భాగవతపురాణఫలరసాస్వాదన
పదవిఁ గనుఁడు రసికభావవిదులు.

భాగవత పురాణం ఎలా అవతరించిందో, ఎలా వ్యాపించిందో సుమధురరూపకంగా పొదిగి చూపిన పద్య మిది. భాగవతం ఒకఫలం. అది వేద మనే కల్పవృక్షం నుంచి జారిపడింది. నేలమీద కాదు, శుకముఖంలో. ఆ సుధాద్రవంతో సురుచిరంగా భాసించే ఆ ఫలరసాన్ని ఆస్వాదించే పదవి రసికభావవిదులది. కావ్యాస్వాదనకు రసికత్వం భావుకత్వం అవశ్యగుణాలు. ఈ పురాణఫలం ఆ అధికారులకే నిర్దేశించబడింది.

పోతన్న కూర్చిన ఈ రూపకమాలికలో "శుకముఖం" అనే సమాసం శ్లేషావాసం. శుకయోగితోపాటు చిలుక తటుకు లొంకడం ఈ పద్యంలో సరికొత్త రుచులు చిలకడం.

మూలభాగవత శ్లోకఫలాన్ని పరమ విధేయంగా తెలుగువారి కందించినాడు పోతన్న.

"మందార మకరందాలు" యువభారతీ ప్రచురణ: వ్యాఖ్య: డా. సి. నారాయణరెడ్డి
వారందరకీ కృతజ్ఞతలతో
— కె.ర.

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# ఓ కప్పు కాఫీ

శ్రీహర్ష

పొరపాట్లు చెయ్యడం మానవ సహజం.

కాని వాటిని నేర్పుగా సరిదిద్దుకోడం ఒక కళ. కొబ్బరి చెట్టు ఎందుకెక్కావురా అంటే దూడ గడ్డికోసం అని చెప్తే అది ఎవరూ నమ్మరు. ఇలాటి పరిస్థితుల్లో అవతలివాడి తెలివితేటలని తక్కువ అంచనా వేసినట్టు తెలిస్తే వాళ్ళకికోపంవొచ్చేస్తుంది. సంజాయిషీ ఇవ్వడంలో అవతలివాడి తెలివిని మెచ్చుకోవడం కనిపించాలి. అదే సమయంలో వాళ్ళలోని బలహీనతని ఉపయోగించుకోవాలి. అదీ కళ.

నిత్య జీవితంలో ఇలాంటి సంజాయిషీలు పరిశీలిస్తే సరదాగా వుంటుంది. మనమూ ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చును.

ఇలాంటివిషయాలు అంతగా తెలియనిఒక చిన్నవాడు చాలా కాలం బ్రహ్మచారిగా ఉండి ఉండి పెళ్ళిచేసుకున్నాడుట. ఆ తరువాత మొదటిసారిగా అతను భార్యని తీసుకుని సినిమాకు వెళ్ళేడు. అలవాటు కొద్దీ ఒక టికెట్ మాత్రం తీసుకున్నాడు.

భార్య ముఖం ఎర్రబడింది.

జన్మతోనే కళాకారుడైన ఆ నూతన గృహస్థుడు తడుముకోకుండా. "చూశావా నిర్మలా! నా మాటే మరిచిపోయి నీకు మాత్రమే టికెట్ కొన్నాను" అని సంజాయిషీ ఇవ్వడంతో "ఆహా! మావారు ఎంత మంచివారు! అని నిర్మల ఎంతో సంతోషపడిపోయింది. అతనికి కష్టనష్టాలు కలగకపోవడమే కాదు. తియ్యటి ఫలితాలూ కలిగే ఉంటాయి.

అయితే ఇలాటి స్వీట్ కబుర్లు లేతలేత సంసారాలలో చెలామణీ అయినట్టు కాస్త సీనియర్ సంసారాలలో చెల్లవు. అనుభవం నేర్పిన పాఠాలు ఆడవాళ్ళకి వొంటబడతాయి. వాళ్ళు భర్తలని పుస్తకం చదివినట్టు తెలుసుకోవడమే కాదు; టీకా తాత్పర్యాలుకూడా రచించగలరు. అలాటి పరిస్థితులు వొచ్చినప్పుడు. చాలా జాగ్రత్తగా వుండాలి. పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రంకాదని పెద్దలు ఒట్టినే చెప్పలేదు కదా!

ఆ మాట తెలియని లక్ష్మీపతి సంసారంలో అనేక ఎగుడు దిగుళ్లు వుండడంలో ఆశ్చర్యం ఏముంది? లక్షింపతిలో రోజుకొక కొత్త లోపాన్ని కనిపెట్టడం లక్ష్మి ప్రత్యేకత. అయితే అవన్నీ పైసంలాటివి. నూరు రూపాయల నోటులాటి విషయం ఏమిటంటే లక్షింపతికి పేకాటమీద సరదా. ఇక దేనికీ లొంగని సమయాల్లోకూడా అతను ఈ చతుర్ముఖ పారాయణానికి లొంగిపోతాడు. అలాటి రోజు ఇంటికి వొచ్చేసరికి ఆలశ్యంకాక తప్పదు.

ప్రాణం విసిగి లక్ష్మి అతనికి అల్టిమేటమ్ ఇచ్చింది.

"మీరేం చేసినా క్షమిస్తానుగాని ఆ దరిద్రపు పేకాట ఆడితే మాత్రం పిల్లల్ని తీసుకుని మా ఇంటికి వెళతాను! మళ్ళీ మీ మొహం చూడను" అంది.

లక్షింపతికి ఆవిడమీద చాలా ప్రేమ. అదినిజం. ఆవిడచేతి వంటమీద కూడాఅతనికి సుమారుగా అంత ప్రేమాను. అతనికి హోటల్ భోజనం అంటేనే కాదు మరొకరి వంట అన్నా ప్రాణాంతంగా ఉంటుంది.

అంచేత లక్షింపతి చాలా గట్టి ప్రమాణాలు చేశాడు. ఆ రోజు నించి మళ్ళీ పేక ముట్టుకోనన్నాడు.




అలాగ రెండుమూడు నెలలు గడిచాయి. లక్షింపతి తన మాట నిలబెట్టుకున్నాడు. కాని విధి బలీయం. దానికన్నా బలీయం పేకాట సరదా. ప్రజాహిత కార్యాలకి ఎప్పుడూ సంసిద్ధులుగా ఉండే అతని మిత్రులు ఒకనాడు అతను ఆటకి రాక తప్పదని బలవంతపెట్టేరు. "పాపం! రంగనాధం భార్య కానుపుకి వెళ్ళి ఆడపిల్లని కన్నది బ్రదర్! ఆ మాత్రం సింపతీ లేదా? ఎవరి భార్యలు పుట్టింటికి వెళ్ళినా ఇంట్లో దీపం పెట్టేవాళ్ళం మనమే కదా! అవసరాలలోనూ, కష్టాలలోనూ ఆదుకోవడం మీ ధర్మం" అంటూ వేదాంతం మొదలెట్టి అతన్ని తీసికెళ్ళారు. అంతే కాదు- అనుకోకుండా ఆ రోజు ప్రాజెక్ట్ సైటుకి వెళ్ళాల్సి వొచ్చిందని ఇంట్లో చెప్పడానికికూడా ఏర్పాటు చేశాడు.

రాత్రి పది దాకా పేకాట ఆడి ఇంటికొచ్చాడు లక్షింపతి లక్ష్మిబల్ కోపంగా వుంది. అతను లోపలికి రాగానే తలుపు మూసి "మీ మాదవరావు వొచ్చి వెళ్ళేడు. జీపు పాడయిందనీ ప్రాజెక్టునించి వొద్దావనీ అబద్ధాలు మొదలుపెట్టకండి. ఎక్కడ వేశారు పేకాట?" అంది ఆమె కోపంకన్నా స్పష్టంగా ప్రయాణానికి సిద్ధంచేసిన పెట్టే. బెడ్డింగూ కనిపించాయి.

నిజానికి సమయం కాదు. తయారుచేసుకున్న అబద్ధానికి అసలేకాము.

అంచేత ముఖం దీనంగా పెట్టి "ఇవేళ గొప్ప పొరపాటు చేశాను లక్ష్మీ! ఆఫీసునించి ఇంటికొస్తూంటే దారిలో నా పాత క్లాస్మేటు సుందరి కనిపించింది. చెయ్యి పట్టుకుని బలవంతంగా ఇంటికి తీసికెళ్ళింది. ఆవిడకి పెళ్ళిపెటాకులు ఏమీలేవులే కాలేజీ రోజులనుంచీ అలాటి కారెక్టరే. కాని నడివీధిలో రభస బాగుండదని ఆమెతో వెళ్ళాను- అక్కడినించి బయటపడేసరికి ఇంత ఆలశ్యం అయింది" అన్నాడు లక్షింపతి.

"ఏం జరిగిందక్కడ?" అంది లక్ష్మి.

"అవన్నీ అడక్కు లక్ష్మీ! తలుచుకుంటేనే సిగ్గుగా ఉంది. మాటల్లో చెప్పించకు. క్షమించు" అన్నాడు అతను.

కొంచెం ఆలోచించింది లక్ష్మి. మీరు అబద్ధం ఆడుతున్నారని తెలుసును. అలాటి తియ్య తియ్యటి మాటలచెప్పి నన్ను మోసగించకండి. మీరెక్కడో పేకాట ఆడేరని తెల్సును"అంది. అతని ప్రయత్నం వృథా అయింది.

ఆ తరవాత ఏమయింది? ఏదోఅయింది. కృష్ణుడంతటివాడు సత్యభామ కాళ్ళు పట్టుకున్నాడంటే అందులో ఏదో రామాన్ని వుండకపోదు. ఒకమాట మరొక మాటకిదారి తీసినట్టు ఒక కదలిక మరొక కదలికకి దారి తీస్తుంది. అయినా ఆలుమగల ఆంతరంగిక విషయాల్లో ఎన్నోరంగులువుంటాయి; మీరే ఆలోచించుకోండి.

వేరే పరిస్థితుల్లో ఈ మధ్య అమెరికాలో ఒక సంజాయిషీల పోటీ జరిగిందిట. స్పీడ్ లిమిట్స్ దాటినందుకు అత్యుత్తమమైన సంజాయిషీ ఏమిటన్నది పోటీ విషయం. గెలుపొందిన ఎంట్రీ తెలుసా? "అలాగ హద్దుమించి వేగంగా వెడుతుంటే పోలీసులు పట్టుకుంటారని భయం వేస్తోంది. ఆ భయం వలన కేలరీలు ఎక్కువ కాలి వొంటిబరువు తగ్గుతుంది" అన్నది.

సాధారణ ప్రచురణకి స్వీకరించినవి కూడా తెలిస్తే బాగుండును- అవసరాలకి వాడుకోవొచ్చును. ●




పెళ్ళి

భార్యా భర్తల నడుమ విరసం ఏర్పడి తీవ్రమైన మాటల వాగ్యుద్ధం జరిగింది.

"నన్ను పెళ్ళి చేసుకోడానికి ఎంత మంది మగాళ్ళు నా యింటి గుమ్మానికొచ్చారు తెలుసా?" అంది భార్య.

"ఆ మూర్ఖుల్లో ఒకడ్ని పెళ్ళి చేసుకోలేక పోయావా?" అన్నాడు భర్త కోపంగా.

"అలాగే చేశాను మరి!" అంది భార్య.

## దేశాభిమానం

మేఘములో గల నీరము గాని
మదిని లోగల నీరము గాని
రెండూ ఒకటై పరుగిడుచుండగ
దండుగ స్పర్థలు మనకెందులకో

వీణాతంత్రుల షడ్జము గాని
వేణు రంధ్రముల షడ్జము గాని
రెండూ ఒకటై లీనముకాగ
దండుగ ఘర్షణ మనకెందులకో

మందారపు మకరందము గాని
కుందమ్ముల మకరందము గాని
రెండూ ఒకటై మధురము కాగ
దండుగ వైరము మన కెందులకో

ఖంజం మొరసిన రూపక తాళం
ఘట వాద్యమున రూపకతాళం
రెండూ ఒకటై మేళవించగా
దండుగ భేదము మన కెందులకో

చందన భూరుహ ఖండము గాని
సాలోద్భిజ్జపు ఖండము గాని
రెండూఒకటై కలసి మండగా
దండుగ క్రోధము మన కెందులకో

మాలికలో గలవెన్నో పూవులు
మల్లెలు జాజులు మందారాలు
అన్నీ కలిసి పరిమళించగా
కన్నుల విప్పులు మన కెందులకో

మతములు భాషలు వేరయినా
మనుషులందరూ ఒకటేరా
మనమందరమూ పాడాలి
మమతా సమతల రాగాలు

— కె. వెంకటశివయ్య

## రొట్టె ముక్క

నేను దక్షిణాది నుంచి వొచ్చాను
గోధుం పిండి నా చెమటతో కలిపి తొక్కి
ఆఫ్రికన్ సూర్యుడి కొలిమిలో వేడ్చి
నేను నీ కోసమే నువ్వెళ్ళే కారు దారిలో
దిగాలుబడి నిల్చుని నత్యంత త్వరిత కార్వేగాన్ని
నా పేవ పుసి కళ్ళ ఆకల్తో ఏలుపుదావని.

కాను
దయుంచి అల్లామీద
కాను అల్లాజీ

కాన్రా నా కొడకా
ఇంత పెద్ద రొట్టె
నా రెండు వక్షోజాలు నీ కర్కశ హస్తాల్తో
పాశవికంగా నొక్కినంత పెద్ద రొట్టె
నీ బ్రెక్ ఫాస్ట్ బల్ల పర్చుకున్నంత వెడల్పు
నీ ఇంటిల్లపాదీ నా పేరు చెప్పుకొని
కడుపు నిండించుకొని పొట్ట ఉబ్బరించినంత ఒట్టు

నేను దక్షిణాది నుండి వొచ్చాను
ఒక్క తేగాస్ నుండే ఏవిటి
ఎక్కడెక్కడినించో వస్తావు నాలాటి వాళ్ళం
అక్కడ బతకలేక
ఇక్కడా
ఎక్కడా బతకలేక

కాన్రా నా తండ్రీ నన్నయినా కాను

—'మో'

ANSWERS TO MATCHSTICK PROBLEMS.

1 : Very simple.



2. More difficult than above.



3. More difficult than above.



4. A real brain teaser.



Can you send some puzzles like this ?

Collected by K.V.Rao from GAMES and other magazines.

When the farmer lost one hurdle, this is the only way he could have done



When the farmer lost another hurdle it becomes really a problem. Again you have to rearrange as below to get 6 equal sized pens.
Did you get this solution ? I admit I could not get for half an hour.




If the farmer looses one more hurdle, can he ever make 6 equal sized pens? If you have a solution, write to us.

*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

**FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL**

**RAMESH SAKARIA**
**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
**Office (212) 532-2180 • Res. (212) 343-1379 eve.**
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

**V R D SYSTEMS**
**CONSULTANTS**

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# సంస్కృతి

– ప్రొఫెసర్ వేమూరి వేంకటరామనాథం*
NAIROBI, KENYA

ఏకటి

స్వామి, నీ దరహాస చంద్రికల విస్తార ప్రభావృష్టిలో
కామ క్రోధ మదాది శాత్రవ గణాక్రాంతమ్ము నా స్వాంతమున్
ప్రేమన్ స్నిగ్ధ మొనర్చి నీ యెడనె కేంద్రీభూతముం జేసి. యా
శామాలిన్య తమస్సు చీల్చగల తేజ స్సింతయేన్ చిల్కవా?

మనసును దుష్టచింతనకు మారని తీరని రీతి నెన్నడో
పణముగ నొడ్డియున్న జనవర్గము సైత మిటన్ భవద్విలో
కన కరుణార్ద్రితన్ కనుల గప్పిన కారుతెఱల్ తొలంగ ద
ర్పణము విధాన దాల్చు తన స్వాంతము నీ ప్రతిబింబసిద్ధికిన్.

నింగికి నూయలల్ బఱపు నీరధి శయ్యల పైని నావగా
క్రుంగుచు పొంగు నా యెడదకున్ స్థిరతన్ కలిగించు నాసతో
లంగరు నెంత జార్చినను రత్నము లంటునె గాని శ్యామలో
త్తుంగ తరంగ ఘర్షణలు దూరని ధారుణి తాక దేలొకో.

నిచ్చలు పారు నీటి కరణిన్. సొలపింతయు లేని ఱెక్కలన్
విచ్చి చలించు గాలి సరణిన్ కడు చంచల మన్న. నంతకున్
హెచ్చగు నా యెడంద. యుచి యెట్లన నీరము నిల్చుపాత్రలో.
నచ్చము స్తబ్ధమౌ ననిలమైనను వేసవి మండు టెండలో.

ఎంతయు మీర నా చపల భావ పరంపర త్రోసిపుచ్చి నా
స్వాంతము నందు నిన్ నిలువ బట్టిన నంపుల దన్క. చిత్ర మా
ద్యంతము లంతు పట్టని విధమ్మున నిల్చియు నిల్వవేమి. నీ
కింతటి చంచలత్వ మని యెన్న డెఱుంగను వేంకటేశ్వరా.

అష్టయమాత్ర

గిరి సానువుల్ గమించి. జడివానల కొంతగ. మంచుముద్ద వా
కల మాటి కొంతగా. నవని గర్భముపై కుబికించు నూర్ధ్వ ధా
రల నడి కొంత. భూధ్ర నికరాగ్రములన్ జలపాత భీష్మ శ
య్యల నొరకొంతగా. జలము లైక్యము నంది నదీనదమ్ములై
కలిసి నిజస్వరూపముల కల్పన వాసి విశాలరత్న గ
ర్భ లహరులై మెలంగెడు తెఱంగున. భిన్నములౌ ప్రవృత్తులన్
కలిమిని. లేమి. భక్తి. భయకంపన. కోరికలన్. విరాగ ని
శ్చలతను దొర్లివచ్చు ధనసంపద భూషణరాశి నీదు చా
యల కమనీయ పీతవసనావరణాక్షయ పాత్ర లోనికిన్.

ఎపటిదో యీ సరోవర మదెట్టిదో యన్న ప్రసక్తి లేకయే.
ప్రచలితమైన భానుపదపంక్తిని నావిరులైన నీరముల్
విచలిత నీలమేఘముల వేసమునంది మరుత్ప్రమోదముం
దిపట క్షుధార్తి దీర్ప నరుదేరవె జీవసధారలై క్షితిన్.

*Our contributor: PROF. V. V. Ramandham was a professor of Commerce in Andhra & Osmania university. After spending nearly 20 years in the U.N. New York he is on a special assignment in Kenya. Prof Ramanadham is an author of many dance dramas and poems.

ఓం.

"అసతోమా సద్గమయ" : అసత్యమునుండి సత్యమునకు గొనిపొమ్ము.
"తమసోమా జ్యోతిర్గమయ" : అజ్ఞానము నుండి జ్ఞానము లోనికి తీసుకుని పొమ్ము.
"మృత్యోర్మా అమృతంగమయ" : మృత్యువునుండి అమృతత్వస్థితిని పొందింపజేయుము.
"ఓం శాంతిః శాంతిః శాంతిః

ఏదైనా శుభకార్యమును తలపెట్టినప్పుడు, ప్రణవ స్వరూపమైన 'ఓం' కారముతో ప్రారంభించి, గణేశ ప్రార్థన చేసి, తరువాత పై సత్యవాక్యములతో దైవప్రార్థన సలుపుదురు. ఏ కొంతసేపైనా ప్రశాంతముగా, ఆనందముగానుండి దైవమును తలంచి దైవానుగ్రహము పొంది జీవన్ముక్తిని పొంద ప్రయత్నింతురు.

— శ్రీమతి ఉట్లూరి అన్నపూర్ణమ్మ
BRIDGEWATER, NEW JERSEY.

"PLEASE LEAD ME FROM THE IDEALISM INTO REALITY, FROM IGNORANCE INTO WISDOM, FROM DEATH INTO IMMORTALITY" "LET THERE BE PEACE ALL AROUND"
WHENEVER AN AUSPICIOUS WORK IS STARTED, IT IS OUR CUSTOM TO BEGIN IT WITH THE DIVINE WORD "OM" AND THEN PRAY LORD GANAPATI, WHO IS TO HELP YOU BY REMOVING OBSTACLES AND THEN THE ABOVE STANZAS. THE SIGNIFICANCE IS TO GIVE YOU PEACE AND TRANQUILITY BEFORE VENTURING INTO YOUR SEARCHES FOR HEALTH AND PROSPERITY.

— Translated by Dr. K. Raghunathan
EDITOR.

For Your Dining Pleasure
Visit

VEENA
INDIA RESTAURANT
Vegetarian & Non-Vegetarian
North & South Indian Cuisine
75-14 Broadway
ELMHURST, NEW YORK 11373
(212) 672-0100
Lunch Friday thru Sunday
Dinner: Tuesday thru Sunday
Closed—Monday
VEENA THALI ...ONLY $4.95

## తీర్థపుటుద్రేకాలు — పాలగుమ్మి పద్మరాజు

వెంకటరెడ్డి ఆఫీసువదలి తన ఇంటికి బయలుదేరేసరికి 5-30 గంట లయింది. ఆవేళే ముట్టిన నలభయి రూపాయల జీతం పక్క జేబులో బరువుగా ఉంది. ఎల్లాగయినా బ్రదుకు మొత్తంమీద బరువుగా ఉంది. తాలూకా కచ్చేరీలో గుమస్తాపని సృష్టిలో అతని నొక్కణ్ణే కష్టపెట్టడానికి సృష్టించబడి ఉంటుందని అతని నమ్మకం. అంతులేని మడతకాగితాల దొంతరలు కట్టలు కట్టలుగా బల్లమీద చూస్తుంటే అతని మనస్సు దిగాలుపడిపోతుంది. అయితే ఎప్పుడూ దిగాలుపడే ఉంటుంది గనక అతని మనస్సు ఇంకో ఉద్వేగాన్ని ఎరగదు.

దారిలో గోపాలస్వామివారి ఆలయముంది. అన్నట్టు ఆవేళ పెద్ద తీర్థం ఉంది. జనం తండతండాలుగా పోతుంటే అతనికి ఆ సంగతి జ్ఞాపకం వచ్చింది. అతడు రోజూ భక్తిగా అసలు గోపాల స్వామికి గుడి ఇవతలినించే దండం పెడుతుంటాడు. గుడిదగ్గర మలుపు తిరిగేచోట ఒకక్షణం ఆగి చేతులు జోడించి పెదవులు మెదిలించి మెల్లగా లెంపలు వాయించుకుంటాడు. ఆఫీసులో మాత్రం అతను అన్ని సంగతులూ మరచిపోతాడు. అతని మనస్సు ఒక్క ఊహ అయినా లేకండా ఖాళీ అయిపోతుంది. లేకపోతే తీర్థం సంగతి ఎందుకు మరచిపోయాడు! అతనికి ఆఫీసు విషయాల మీద అంత పెద్ద శ్రద్ధ లేదు. మరచిపోవడం అతనికి అలవాటయిపోయింది.

రంగురంగుల చీరలు కట్టుకొని రకరకాల ఆడవాళ్లు ఒత్తుకుంటూ నవ్వుకుంటూ తీర్థం వేపు పోతున్నారు. ఇంత మంది ఆడవాళ్లు లోకంలో ఉన్నారని అతనికి వింతగా తట్టింది. తన ఇంట్లో ముసిలితల్లి తప్ప ఇంక లోకంలో ఆడవాళ్లు ఉంటారన్న సంగతి అతడు మరచిపోయాడు.

గుడి ఇవతల చెరువులో ఆడవాళ్లంతా దిగి కాళ్లు కడుక్కుంటున్నారు. మోకాలు వరకూ జాగ్రత్తగా చీర ఎత్తి కడుక్కుంటున్నారు. కొందరు వయసులో ఉన్న కొంటెపిల్లలు ఒకళ్లమీద ఒకళ్లు నీళ్లు జిమ్ముకుని పరుగెత్తుతున్నారు. వాళ్ళ రొమ్ములు బిగుతుగా గుత్తంగా కదలడం వెంకటరెడ్డి చూశాడు. అతనికి పాతపాత సంగతులన్నీ గుర్తుకువచ్చాయి.

మిఠాయి దుకాణాలు నూనె వాసన కొడుతున్నాయి. నీరెండలో లేచిన దుమ్ము గొప్పగా అనుతోంది. చెరుకుగడలు గుట్టలుగా పడవేసి ఉన్నాయి. ఎక్కడ చూసినా జనం జనం. కొత్త బట్టలు కట్టుకుని పిల్లలు చేతులు నాకుకుంటో ఏవేవో తింటున్నారు. కొందరు అప్పుడే పాడయిన బూరాలను నిస్పృహతో ఊదడానికి ప్రయత్నిస్తున్నారు. రంగురంగుల బుడగలు ఎగరవేస్తూ ఒక ఆడది అమ్ముతోంది. కిర్రుకిర్రుమనే చిచికలు గాలిలో గిరగిర తిరుగుతున్నాయి. నిన్నటిదాకా నిర్జనంగా ఉన్న ఇసుకపర్ర ఒక పట్టణంగా మారిపోయింది. కిక్కిరిసిన జనప్రవాహంతో మెల్లగా నడుస్తున్నాడు వెంకటరెడ్డి.

అతని కప్పుడే కొద్దికొద్దిగా గడ్డం నెరుస్తోంది. నలభయి సంవత్సరాలు దాటుతున్నాయి మరి. అతనికి ఒకసారి పెళ్ళి అవబోయి తప్పిపోయింది. ఆ తరవాత అతను మళ్లీ పెళ్లికోసం ప్రయత్నించలేదు. అతని కసలు చిన్నతనంలో పెళ్లి అంటే కొంత భయంగా ఉండేది. అంత జనసమూహంలో ఎంతో ఒంటరితనం దిగులు అతని మనస్సుని ఆవరించాయి. తన పెళ్లి తప్పిపోయిన నాటి ఘట్టం అతను జ్ఞాపకం చేసుకుంటో ముందుకు నడుస్తున్నాడు.

నాగమ్మని అతను బాగానే ఎరుగును. నాగమ్మ తండ్రి తన తల్లి దగ్గరకు వచ్చి పెళ్లిసంబంధం సంగతి మాట్లాడడం అతను తలుపు పక్కనించి విన్నాడు. ఇరవయి ఏళ్ళక్రితం నాటి సంగతి. అప్పుడతనికి పెళ్లి అన్నా, అసలు ఆడవాళ్ళన్నా ఎంతో సిగ్గు. అతనికి నాగమ్మని చూపించారు. ఓనాడు వాళ్ళ ఇంటి ముందునించి వెడుతుంటే నాగమ్మ అరుగుమీద కూర్చుంది. అతనికి భయం వేసింది కాని ఆగాడు. ఏదో పలకరించాడు. ఆమె ముఖం వంచుకుని ఏదో సమాధానం చెప్పింది. ఇంట్లో ఎవరూ లేరని గావును చెప్పింది. అతని బుర్రలో ఏదో గింగురు మంటోంది. తల తిరుగుతున్నట్టు అనిపించి అరుగుమీద కూర్చున్నాడు. ఆమె లేచిపోలేదు. కొంత నత్తిగా, కంగారుగా ఏదో అడిగాడు. నేను నీకు నచ్చానా? అని అడగాలని అతని ఉద్దేశం. ఆమె చిరునవ్వు నవ్వినట్టు అతనికి అనుమానం. ఆమె చటుక్కుని ఇంట్లోకి పారిపోయింది. అతనికి ఏంచెయ్యాలో తోచలేదు. అతనుకూడా ఇంట్లోకి పరిగెత్తాడు. ఆమె గబుక్కుని గదిలోకి పోయి తలుపు వేసుకోబోయింది. అతను అనుకోకుండానే ఆమెవేపు చేతులు జాచాడు. ఆమె తలుపు వేసుకుంది. కాని ఆమె చీరచెరగు అతని చేతుల్లో చిక్కుకుంది. అతనికి ముచ్చెమటలు పోశాయి. గదిలోనించి ఆమె ఆపత్తులోపడ్డ మనిషిలాగ మెల్లగా ఆదుర్దాగా అంది "నీకు దండం బాబోయి! నన్ను వొదులు బాబోయి!" అతనికి అమిత భయం వేసింది. అతనసలు ఏమీ చేద్దామనుకో లేదు. మనస్సంతా స్తబ్దంగా అయిపోయింది. చిత్రం ఏమిటో చేతులు మాత్రం చీర చెరగు వొదలలేదు. లోపలనుంచి ఆమె ఏడుపు సన్న సన్నగా వినపడింది. అతని చేతినరాలు పట్లువిడ్డాయి. అతని కాళ్లు కదిలాయి. ఒక చెడ్డ కలలోనించి మేలుకున్నట్టు అతను అవతలికి వెళ్ళిపోయాడు. అతనికి రాత్రులు ఆమె ఏడుపు కలలో వినబడింది. నాగమ్మ తండ్రి మళ్లీవస్తే తనకి పెళ్లాడానికి అసలు ఇష్టంలేదని చెప్పేశాడు. అంతా ఆశ్చర్యపడ్డారు. అయినా అతను పట్టిన పట్టు వదలలేదు. నాగమ్మ ఎక్కడుందో ఇప్పుడు! ఈ తీర్థంలోనే ఉండొచ్చు!

అతను ఒక్కసారి నిలబడి నాలుగు పక్కలా చూశాడు. ఒక గాంధీటోపి పెట్టుకున్న వ్యక్తి కాంగ్రెసు జండా పట్టుకుని ఆ మూకలో గొంతెత్తి అరుస్తున్నాడు. కొంతమంది అతని చుట్టూ చేరారు. వెంకటరెడ్డి దగ్గరగా వెళ్లాడు. అతను కాంగ్రెసుకి వోటు ఇమ్మని అరుస్తున్నాడు. ఎన్నికలు దగ్గరపడుతున్నా యని అతనికి వెంటనే జ్ఞాపకం వచ్చింది.

చీకటి పడుతోంది. అతనికి దిగులుగా ఉంది. పక్కని ఉన్న సోడాకొట్టుదగ్గర ఆగాడు. తెల్లని దీపపు కాంతిలో ఎర్రగా పచ్చగా అమర్చిన సీసాలు చూస్తే అతనికి దాహంవేసింది. ఒక క్షణం ఆగాడు. సోడా అర్ధణా, జేబుమీదికి చెయ్యిపోనిచ్చాడు. రంగు తాగితే ఆరు కానులు. అనుమానించాడు. ఇంతలోకే జనప్రవాహం తోసుకు వస్తోంది. అతను ఏదీ తాగకుండానే ముందుకి నడిచాడు. అతని చెయ్యి పక్కజేబుమీద ఉంది.

అతనిచుట్టూ చీరలు రెపరెప మంటున్నాయి. మెత్తని భుజాలు రాసుకుంటూ పోతున్నాయి. చేతికి తగులుతూ అందీ అందకుండా ఒక పెద్ద ఆడప్రపంచం వెళ్లిపోతోంది. అతనికి అంగుళం దూరంలో నించి అద్భుతమయిన వ్యక్తులు పోతున్నారు. అతనికి ఏదో చెయ్యి దాటిపోతున్నట్టు ఆదుర్దాగా ఉంది. తీర్థపు ఉత్సాహం వాళ్ల నున్నని ముఖాల మీద ప్రతిబింబిస్తోంది. ఉత్సాహంతో వాళ్లు మరీ పొంకంగా కనబడుతున్నారు. కొత్త చీరల అడుగున వారి శరీరపు రేఖలు చూచాయగా అతనికి మత్తెక్కిస్తున్నాయి.

దీపాలన్నీ వెలిగించారు. చీకటి పడింది. అతను గుడి గుమ్మం లోకివచ్చాడు. అక్కడ జనసమ్మర్దం ఎక్కువగా ఉంది. గుమ్మంలో నించి మగ ఆడ ఒత్తుకుంటూ నొక్కుకుంటూ లోపలికి పోతున్నారు. అతను కూడా ఆ సమ్మర్దంలో పడ్డాడు. అతని ఊపిరితిత్తులకు నున్ని పక్కలా ఒత్తిడి తగిలింది. కాని గుమ్మందగ్గర చీకటిలో వ్యక్తులు తగలలేదు. ఇంతాజేసి అతను కొబ్బరికాయలూ, అరటిపళ్లూ కొనుక్కురావడం మరచిపోయాడు. అంచేత గర్భగుడిలోకి పోకుండా మండపం పక్కని నిలబడ్డాడు. ఆవేళ అతనికి దేవుడికి దండం పెట్టాలని ఎందుకో తోచలేదు. చుట్టుప్రక్కల కుర్రవాళ్లు ఆడవాళ్ళతో హాస్యాలాడుతున్నారు. విరగబడి నవ్వుకుంటున్నారు. ఒకరినొకరు తోసుకుంటున్నారు. లోపలినించి గుడిగంట తరచు మోగుతోంది. గర్భగుడిలో నించి మంత్రాలు, సంభాషణ అనేక ప్రతిధ్వనులతో ఇవతలికి వినబడుతోంది.

వెంకటరెడ్డి ఒక్క నిట్టూర్పు విడిచి, పక్క గుమ్మం వెంట గుడి ఇవతలికి వచ్చాడు. పక్కగుమ్మం ఒక సందులోకి ఉంది. సందు చీకటిగా ఉంది. గుడినించి ఇవతలికి వచ్చే జనం సందులో క్రిక్కిరిసి ఉన్నారు, తీర్థం వేపు దీపాలవెలుగు దూరంలో కనబడుతోంది. చీకటిలో తోసుకుంటూ అటువేపు జనం నడుస్తున్నారు. మనిషికీ మనిషికీ అంగుళం ఖాళీలేదు. అనంతమైన ఒక చీకటి సొరంగంలో నడుస్తున్నట్టు అనిపించింది వెంకటరెడ్డికి. అతని చుట్టూదేహాల ఒత్తిడి అతన్ని తొందరపెట్టింది. ఒక పది గజాలలో సందు పెద్ద రోడ్డులో కలుస్తుంది. అప్పుడు ఏదో జరిగింది.

అవతల తీర్థంలో పెద్ద కల్లోలం చెలరేగింది. దీపాలవెలుగులో చెరుకుగడలు గాలిలో ఎగురుతున్నాయి. అమ్మోయి! 'బాబోయి' అని కేకలు వినబడుతున్నాయి. సందులోకి జనం తోసుకువస్తున్నారు. సందుకొనని కొంచెం వెలుగూ, చీకటిగా ఉంది. పక్కనున్న గుమ్మంమెట్లు ఎక్కి అరుగుని ఆనుకున్నాడు వెంకటరెడ్డి. సందులో కల్లోలం ఎక్కువయింది. ఇంతలో అతని దగ్గరగా బాబోయి! అని ఆర్తనాదం వినపడింది. ఎవరో తూలి అతనిమీద పడ్డారు. మెట్టు జారింది కాబోలు కింద పడబోయారు. అతను ఒక చేత్తో పట్టుకున్నాడు. మెత్తని స్త్రీ దేహపు స్పర్శకు అతనివళ్ళు పులకరించింది, అతని చేతులు పట్టువదలలేదు. ఆ స్త్రీ పట్టు వదిలించుకోలేదు. చుట్టూ జనం ఒత్తిడి ఎక్కువయింది. అతను నిలబడ్డ మెట్టు మీదికి ఆమెకూడా ఎక్కింది. అరుగుమీద చెయ్యి ఆనుకోబోయి

## పందెం

"ఆ వంక మార్చి నలభై పెట్టండి. ఇంటివాళ్ళు గోలపెట్టేస్తున్నారు. మన మీటరు మనకుంటే బావుణ్ను. మనిష్టం వచ్చినన్నివాట్ల బల్బు పెట్టుకోవచ్చు." శ్రీమతి అంది.

"ఆ గుడ్డి వెలుగులో ఏం చదువుకుంటాం" విసుక్కుంటూ లేచాను బల్బు మార్చడానికి.

అప్పటికే సాయంత్రం నుంచి వెలుగుతున్న బల్బేమో. బాగా వేడెక్కిపోయింది.

"ఆ తువ్వాలందుకో" అన్నాను.

"ఏం! బల్బంత వేడిగా వుందా....?"

"ముట్టుకు చూస్తే తెలుస్తుంది. ఎంత వేడిగా వుందో...."

"ఆ మాత్రం వేడి వోర్చలేకపోతే మీరేం మగాళ్ళండీ.." నవ్వుతూ అంది.

"నువ్వు పెద్ద ఆడదానివిగనీ- ఈ బల్బు వుత్తిచేత్తో పట్టుకో చూద్దాం...."

"ఎంత పందెం....?"

"రూపాయిస్తాను."

"బోడి రూపాయికోసం చెయ్యి కాల్చుకోవాలా?"

"మరి....!"

"వందిస్తే ప్రయత్నిస్తా...."

"వందా....! దులుపుకు రావాలి...."

"దులుపుకొస్తారో... ఏరుకొస్తారో...."

"పోనీ రెండిస్తా...."

"పది తగ్గిస్తా....తొంభై దాలు...."

"అయిదు...."

"ఎనభై...."

"పది...."

"డెభై...."

"ఇరవై...."

"అరవై...."

"ముప్పై...."

"ఏభై.."

"ఆఖరిమాట నలభై ఇస్తా...."అన్నాను నేను.

"సరే మీ మాటే కానివ్వండి...." ఉత్తిచేత్తో బల్బు అందుకుంది శ్రీమతి.

అప్పటికే అది చల్లారిపోయి అరగంటైంది.

—అంగర వెంకటశివప్రసాదరావు

---

చాల కాలం తర్వాత కలుసుకొన్నారు ఆ యిద్దరు మిత్రులూ.

"కుశలమా? పెళ్ళైందా? పిల్లలా?" అడిగాడు మొదటి వ్యక్తి.

"కుశలమే. పెళ్ళయింది. పిల్లలు కూడా- నాక్కాదుసుమా: నేను ప్రేమించిన అమ్మాయికి" చెప్పాడు రెండవ వ్యక్తి.

—ఎ. వి. రామారావు, గుత్తెనదీవి

"కణాల్ అంత పెదది వుండగా డాక్టరు గారు మిమ్మల్ని అంత తొందరగా ఎలా పరీక్ష చేశారు"? అని ఆశ్చర్యంగా అడిగింది భార్య ఒకవేళ డాక్టరు తెలుసునేమో ననకుని.

"అబ్బే! ఏమీ లేదు. నేను హాల్లోకి వెళ్ళి వెళ్ళగానే మూర్ఛపడినట్లుగా పడ్డాను. వెంటనే ప్రక్కనున్న పేషెంట్లే నన్ను డాక్టరు దగ్గరకు తీసుకువెళ్లారు" అన్నాడా భర్త.

## తీర్థపు ఉద్రేకాలు - ముగింపు

అతని రొమ్ముమీదికి వాలిపోయింది. అతను మెల్లగా ఆమె పక్కలు చేతులతో తాకాడు. ఆమె లేచిపోలేదు. 'బయమేత్తంది బాబోయి!' అంది ఆమె. అతడు అప్రయత్నంగా అభయ మిస్తున్నట్టుగా తన చేతిని ఆమె నడుముచుట్టూ పోనిచ్చాడు. ఆమె గబగబా ఊపిరి తీసుకుంటోంది. ఊపిరితో ఆమె రొమ్ములు సూటిగా అతని రొమ్ముమీద బరువుగా ఆనుతున్నాయి. ఆ కను చీకటిలో ఆమె, ఆకారం అస్పష్టంగా అతనికి ఆనింది. అతని రెండో చెయ్యికూడా ఆమె నడుమునుచుట్టింది. ఆమెను మెల్లగా అదుము కున్నాడు. ఆమెతల అతని మెడదగ్గర ఆనింది. ఆమె అతని చేతులు విదిలించి తీసివెయ్యలేదు. అతను సాహసించి ఆమె మెడమీద పెదవులు ఆనించాడు. కిచకిచలు పెట్టినట్టు ఆమె చటుక్కుని మెడ వంచింది. ఒక క్షణం అయిన తరవాత ఆమె తొందరగా అతని కౌగలినించి విడిపించుకుని ఆ జనంలో మాయమయి పోయింది. అతని శరీరంచుట్టూ ఏదో ఒత్తిడి చటుక్కుని పోయినట్టు అతనికి అనిపించింది. అతనిగుండె పిచ్చెక్కినట్టు కొట్టుకుంటోంది. మెల్లగా తప్పించుకుని సందులోనించి రోడ్డుమీదికి వచ్చాడు. ఆమె ఎల్లాఉంటుందో ఊహించుకోబోయాడు. పద్దెనిమిది సంవత్సరాలుండొచ్చు. ఎంత సూటిగా గట్టిగా ఉన్నాయి రొమ్ములు! అతని చేతులకి తగిలిన ఆమె శరీరపు సున్నదనాన్ని అతడు గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. ఆమె మెడ ఎంత మెత్తగా ఉంది! అందులోనూ ఏదో వింత వాసన!

అతని జీవితంలో అది మొదటిసారి స్త్రీ స్పర్శ తగలడం. అతని నవనాడులు ఏదో మోతలాగ మోగుతున్నాయి. అతని శరీరం అంతా చెమటతో తడిసిపోయింది. ఇంత వింత అనుభవం అతనికి ఎన్నడూ కలగలేదు. తనవంటి వాడి రొమ్ముమీద ఒక స్త్రీ ఎన్నడయినా ఆనుకుంటుందని అతనికి ఎప్పుడూ అనిపించలేదు. ఎవరికీ, ఎప్పుడూ లభించని అనుభవం ఏదో అతనికి దొరికినట్టు అతనికి అనిపించింది. ఆమె స్పర్శ అతన్ని ఇంకా వొదలలేదు.

అతను ఎవరినో ఆ గోలని గురించి అడిగాడు. కొందరు తాగుబోతులు కొట్టుకున్నారట. ఏదో పాత వైరాలున్నాయట. సోడాకొట్టు ఇంతలోకే అతనికి కనబడింది. రంగు రంగులబుడ్లు దీపవువెలుగులో ఆకర్షణంగా కనబడ్డాయి. అతనికి అమితమయిన దాహం వేసింది. అరుకానులు ఇచ్చి రంగు తాగాలని నిశ్చయించుకున్నాడు. అలవాటు ప్రకారం అతనిచెయ్యి పక్క జేబుమీదికి పోయింది.

జేబులో పర్సు లేదు.

అతడు పిడుగుపడినట్టు అల్లాగే నిలబడిపోయాడు. ఆ రంగు రంగుల బుడ్లు దీపపు వెలుగులో వెగటుగా కనబడ్డాయి. బ్రతుకు వెగటుగా తోచింది. క్రుంగిపోయి అతని మనస్సు బరువుగా వేలాడింది.

అతడు ఇంటికి మళ్ళాడు.

(పాలగుమ్మి పద్మరాజు "గాలివాన" కథల సంపుటి నుండి పునర్ముద్రణ, కృతజ్ఞతలతో

## జాతీయ భద్రతా చట్టం!

కవచ కుండలాలు తీసుకెళ్తూ
ఇంద్రుడు నన్ను అడిగాడు-
"నువ్వేలాగూ యిపుడు అసహాయుడివి
నీ కళ్ళూ చెవులూ కూడా నాకిచ్చేయ్!
నీ రక్షణ బాధ్యత నేను వహిస్తాను!" అని!
కళ్ళూ చెవులూ ఇంద్రుడు తీసుకెళ్ళాడు!
అహల్య బలత్కారాన్ని
నే నిప్పుడు చూడలేను!
ఆమె ఆర్తనాదాల్ని వినలేను!
ఇపుడు నేను బ్రతికుండీ-
చచ్చినవాడితో సమానం!

ఒరియా మూలం :
భగవత్ ప్రసాద్ రథ్

అనువాదం :
జ్యోత్స్న








WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

353-5000

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

On Sale

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

SPECIAL SALE ITEMS EVERY WEEK

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

Answers to Telugu Jyothi Questions of the month — From page 1.

1. David Rice Atchison, President of the Senate pro tempore. President Polk's term ended on Sunday March 4th 1849 at noon. His vice President George Dallas resigned President of the Senate on March 2nd, 1849. President Zachary Taylor took his oath of office as President on Monday, March 5th, 1849. So, Atchison was the President for one day.
2. Ethopia, Guinea and Mali have exactly similar colors in their national flags, and so too the sequence of the colors. Ethopia has red, yellow and green transversely place, Guinea, the above three colors in the same order but vertically, while Mali has green, yellow and red in sequence from left to right vertically.
3. Wall Street Journal is published by Dow Jones and Co, who are the 'tops' in Wall Street Stock Exchange. Wall Street Journal take pride in their delivery service to their customers - both on time and almost always 100% complaiance ! They often quote one Mrs Patty Golightly, who once completed her delivery on Friday, went to hospital to deliver her baby, and was back on her Journal delivery on Monday ! Don't you think, that was far beyond the call of duty ? That is sincerity !
4. Mayday is the International word for Emergency. This code word became more popular as the word for Emergency, after Gary Powers, the U-2 spy plane pilot was captured on Russian soil on May ist, 1960. This incident increased the International tensions then very high, especially betseen Russia and USA. To get back Powers, USA had no choice but to exchange for a captured and well prooved Russian spy.
5. The Rose is the national flower of England, Iran, Honduras, Poland, Rumania and Czekoslavakia.
6. This may surprise you, but it is true that Leonardo de Vinci did a preliminary drawing in charcoal of Modonna Lisa, the person in the picture of Mona Lisa. This charcoal sketch, which is almost exactly like the Mona Lisa itself, except for colors, is in Conde Museum in Chantilly, France.
7. If you watch the last words, you can make out Kola, and then perhaps you can guess the whole thing as "Pepsi Cola". This is in Russian; and Pepsi Cola is the first US consumer product for sale in USSR. Recently, Coke has entered the Russian market, and now both Coke and Pepsi Cola are entering all communist countries. Incidentally, Coke is monopolising China market, although both Coke and Pepsi Cola are available in Hong Kong !
8. H M S Trinidad, the Royal Navy's prize destoyer was torpedoed NOT by Japan nor Germany nor USA. It just torpedoed itself. In 1944, HMS Trinidad was escorting a convoy of cargo ships when two German battleships attacked the last vessel in the convoy. HMS Trinidad with its good speed and superior guns, circled round to attack the two battleships while on the look out for enemy submarines. During this manoevor, somebody made a mistake in setting up the gyroscope of the torpedo they released to attack the German battleships. Net result was, the torpedo made a nice big circle around the two battleships and came back and hit the Trinidad. It made a big hole amidst the ship, but Trinidad managed to go to a port safely on its own. Ultimately Royal Navy decided to scrap it rathen than get it repaired and use it again.
9. Amongst all wines, Burgundy wines are supposed to be the best, and Pinot Noir, a very special variety of grapes which grow in and around Burgandy are the best wine producing grapes. Burgundy is in France.
10. Mona Lisa, painted by Leonardo de Vinci shows two defects in the woman picturised (Modonnna Lisa). It is very difficult to catch them. One is Mona Lisa has a small swelling near her right lower eyelid (chalazion) and the other is, esctropia, a mild 'cross-eye'.

Telugu Jyothi 20 questions - Answers continued

11. Although Hawaian islands, small and big, are about 100 islands, eight of them are the larger ones ; and well habitated. They are : Hawaii, Kahoolawe, Kauai, Lanai, Maui, Molokai, Niihau, and Oahu. Do you know which of these islands has the capial, Honolulu ?
12. Lake Superior with 2,728 miles of coast line and 31,700 suare miles in area is the biggest.
13. Alfred Hitchcock, directed and acted in many movies of his own, but never got the Oscar ! He directed some 50 movies, and acted in 30 of them.
14. Sweeping out from the Alaska peninsula in a graceful 1,200 mile across northern Pacific, the Aleutian islands form the longest and most remote chain of islans in the world. Like Hawaian islands, they have originated from volcanoes, and these islands belong to USA.
15. When Tensing Norkay and Sir Edmund Hillary climbed for the first time Mt Everest on May 28th, 1953, they carried with them the flags of India, Nepal and Great Britain, and these were erected on the top. A UN emblem was also included.
16. Yes ! Adolf Hitler was the "Man of the Year" for 1938 Time. The publishers of Time magazine feel that their 'Man of the Year' is one who has put in considerable impact on mankind for that year. You must be remembering, Time selected Ayotollah Khomeni as their Man for 1980.
17. John Adams, John Quincy Adams, Theodore Roosevelt, Rutherford Hayes, Franklin Roosevelt, John F Kennedy are graduates of Harward.
18. Many people consider Los Angeles as the largest (in square miles) city, but actually, Jacksonville, Florida, with an area of 840 sq. miles is the largest city although much less populated.
19. No ! Sun is constantly moving in Space !
20. This question was asked for fun. Many straphangers of NY subway system consider the IRT train, no 7 (Flushing) line as the Oriental Express as more orientals live in Flushing area, than in any other place in NY.

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# మళ్ళీ వెండితెరపై ఎన్. టి. ఆర్(?)

నటరత్న ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు తిరిగి చలన చిత్రాలలో నటిస్తారా? హైదరాబాద్‌లో డిసెంబర్ 28న "ఉదయం" దిన పత్రిక ప్రారంభోత్సవసమావేశంలో ఎన్. టి. ఆర్. చేసిన ప్రసంగాన్ని గమనిస్తే ఆ అవకాశం ఉందేమో అనిపించడంలో అత్యుక్తి ఏమీలేదు.

"ప్రజాసేవ కోసం రాజకీయ రంగంలో ప్రవేశించాను. ప్రజలు కోరిన పక్షంలో తిరిగి నేను చలన చిత్రాలలో నటించవలసివస్తుందేమో!" అన్నారు ఎన్.టి. రామారావు.



"నేను సంవత్సరానికి కనీసం ఒక చిత్రంలో నయినా నటించాలని ఎంతో మంది ప్రజలు కోరుతున్నారు. నా మంత్రివర్గ సహచరుడయిన యస్. శ్రీనివాసులు రెడ్డిగారి ద్వారా పెక్కుమంది ఈ విషయానికి సంబంధించి విజ్ఞప్తులు కూడా పంపడం జరిగింది. రాజకీయ రంగంలో ప్రవేశించినానాఅభివృద్ధికి, అశేష ప్రజాదరణకు మూలకారణమైన కళారంగాన్ని ఎలామరువగలను? ఆ కారణంగా తిరిగి చలనచిత్రాలలో నటిస్తానేమో! ఆ చిత్రానికి దాసరి నారాయణరావుగారిని దర్శకత్వం వహించవలసిందని కోరుతానేమో!" అన్నారు ఎన్.టి. రామారావు పత్రికల హర్షధ్వానాల మధ్య.

# ఒంటిమీద నూలుపోగయినా లేకుండా!



సిల్క్ స్మితకు చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక స్థానం.... ప్రత్యేక స్థానం అంటే తనతోపాటు నటించే నటీనటులలో కొందరికంటే తాను నొప్పుకుండా. నిర్మాతను నొప్పించకుండా వుండే స్వభావం కలిగి వున్నది. వొళ్ళు దాచుకోకుండా నటించడంలో కూడా సిల్క్ దే పైచేయి అందుకు ఈమధ్య సిల్క్ చేస్తున్న నృత్యాలే నిదర్శనాలు. తెలుగు, తమిళ భాషలలో అత్యధికంగా అభిమానులున్న శృంగార తార ఒక్క సిల్క్ కావటంతో సిల్క్‌నే కథానాయికగాపెట్టి చిత్రాలు ఎందుకు నిర్మించకూడదనే ఆలోచన మన నిర్మాతలకు చాలామందికి రావటంతో సిల్క్ కథానాయికగా జానపద చిత్రాలు అధికం కాసాగాయి. అందులో "మాయామోహిని" చిత్రం ఒకటి. సాధారణంగా చిత్రాలలో సిల్క్ ధరించే దుస్తులను తానే స్వయంగా డిజైన్ చేసుకుంటుంది. అలాగని శరీరం అంతా కప్పించని 'డిజైన్స్' సెలెక్ట్ చేయదు "మాయామోహిని" కోసం ఒక డిజైన్ స్వయంగా రూపొందించటం జరిగింది. ఆ డిజైన్ ప్రకారం శరీరంపై ఒక్క నూలుపోగు కూడా వుండదు. అన్నీ బంగారు రంగుతో వున్న ఆభరణాలే. తాను ధరించే బ్రాసియర్‌తో సహా. ఈ డిజైన్ రూపొందించేందుకు 'సిల్క్ స్మిత' కొన్ని కొన్ని విదేశీ పుస్తకాలనుకూడా 'రిఫర్' చేయవలసి వచ్చింది. శరీరంపై ఒక్క నూలుపోగైనా లేకుండా ఉత్త ఆభరణాలు మాత్రమే ధరించేందుకు ఏనాటికైనా కొంత ధైర్యం కావాలి. 'సిల్క్'లో ధైర్యానికి లోటేమున్నది. ఆ ఆభరణాలు ధరించి 'మాయామోహిని' చిత్రంలో అతి ధైర్యంగా నటించ గలిగింది.

ఇంతకూ ఆ ఆభరణాలు తయారు చేయడానికి అయిన ఖర్చు ఎంతనుకున్నారు? ఒక్క 20 వేల రూపాయలు మాత్రమే.

# "బుల్లెట్" మూడవ షెడ్యూలు పూర్తి

చిత్ర కల్పన ఫిలింస్ బేనర్ పై బాపు దర్శకత్వంలో ముళ్ళపూడి రచనలో హీరో కృష్ణంరాజు నటిస్తున్న భారీ చిత్రం "బుల్లెట్".

భక్త కన్నప్పలో కన్నప్పగా, మనవూరి పాండవులులో అభినవ కృష్ణుడిగా కృష్ణంరాజు ప్రేక్షకుల మనసులపై శాశ్వత ముద్రలు వేశారు. తిరిగి చాలాకాలం తర్వాత బాపు, రమణ, కృష్ణంరాజు కలయికతో యాక్షన్, సెంటిమెంట్ సమపాళ్ళలో కలబోసుకున్న చిత్రంగా "బుల్లెట్" చిత్రం తయారవుతోంది. ఈ చిత్రంలో కృష్ణంరాజు వివిధ రకాల గెటప్స్‌లో కనిపిస్తారు. ఏదైనా సాధించగల బుల్లెట్‌గా, ఏమీ తెలియని అమాయకుడుగా, పెళ్ళిచేసే పూజారిగా మాత్రమేకాక "మా తెలుగుతల్లి" పాటలో శ్రీకృష్ణదేవరాయలు, మహామంత్రి తిమ్మరుసు, త్యాగయ్య, తిక్కన పాత్రలన్ని ధరిస్తున్నారు. గెటప్‌లో సంభాషణల్లో చాలా వైవిధ్యం వుంది. కథనే, కథలోని పాత్రల్ని ఒక ప్రత్యేకత సంతరించుకునేలా తీర్చిదిద్దటం జరిగింది. కృష్ణంరాజు నట వైదుష్యాన్ని చూపించడానికి "బుల్లెట్" చిత్రం ఒక చక్కని వేదిక అవుతుంది. కృష్ణంరాజు ఫైట్స్ ఈ చిత్రంలో ఒక ప్రత్యేకత.



డిసెంబర్ 10 నుంచి 24 వరకు మద్రాసులోని వివిధ ప్రదేశాల్లో ముఖ్య సన్నివేశాల చిత్రీకరణతో మూడవ షెడ్యూలు పూర్తయింది. తిరిగి జనవరి 4 నుంచి వారంరోజుల పాటు నాల్గవ షెడ్యూలు జరుగుతుంది. ఫిబ్రవరి 12 నుంచి 25వరకు కొచ్చిన్‌లో క్లయిమాక్స్ చిత్రీకరించటానికి భారీయెత్తున సన్నాహాలు చేస్తున్నారు. అతివేగంగా నడిచే మోటారు బోట్లలో క్లయిమాక్స్ వుంటుంది. క్లయిమాక్స్. ఫైట్స్. చేజ్‌ల చిత్రీకరణకు లండన్ నుంచి రాయ్ క్లైమిన్ వస్తున్నారు.

రాయ్‌క్లైమిన్ "గతంలో మిడ్‌నైట్ ఎక్స్‌ప్రెస్, ఎలెన్" లాంటి భారీ ఆంగ్ల చిత్రాలకు డైరెక్టర్ ఆఫ్ స్పెషల్ ఎఫెక్ట్స్‌గా పనిచేశారు. కొచ్చిన్‌లో సముద్ర జలాలపై చిత్రీకరించే ఈ క్లయిమాక్స్ సన్నివేశానికి కావాల్సిన బోట్లను అవసరాలకు వీలుగా ప్రత్యేకించి నిర్మింప చేస్తున్నారు. బహుశా ఒక తెలుగు చిత్రానికి ఇంత భారీగా క్లయిమాక్స్‌ని రూపొందించటం ఇదే ప్రథమం కావచ్చు.

ఈ క్రింది పేర్లు గల కొత్త టైటిల్స్ గత నెల దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలిలో నిర్మాతలు రిజిష్టర్ చేయటం జరిగింది.

| | | |
|---|---|---|
| చిక్కడు–దొరకడు | — | లలితాంబిక ఫిలిమ్స్ |
| చూడు నా తడాఖా | — | పి.యస్.ఆర్. పిక్చర్స్ |
| దేవుడూ జాగ్రత్త | — | శ్రీ లక్ష్మీ ఫిల్మ్ కంపెనీ |
| కాషోమ్రా | — | ఇ.వి.యం.యం. ప్రొడక్షన్స్ |
| కొండవీటి దొంగ | — | విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ |
| న్యాయానికి ఉరి | — | శ్రీ లక్ష్మీదేవి పిక్చర్స్ |
| రంగవల్లి | — | శ్రీ కాంతి చిత్ర |
| టైగర్ అండ్ టార్జాన్ | — | శ్రీ మురళీకృష్ణ పిక్చర్స్ |
| సృష్టి | — | తారక ప్రభు ఫిలింస్ |
| కస్తూరి | — | విజయా కమర్షియల్స్ |
| కేటుగాళ్ళకు సవాల్ | — | శ్రీ వెంకట అరుణ్ సినీ క్రియేషన్స్ |
| లేత మనసులు | — | శ్రీ సాయి కంబైన్స్ |
| మనసే దేవాలయం | — | మదర్‌లాండ్ పిక్చర్స్ |
| త్యాగం | — | యస్.ఆర్.యస్. పిక్చర్స్ |
| యోధాన యోధులు | — | విజయా కమర్షియల్స్ |
| భావన | — | శ్రీ అన్నపూర్ణా ఇంటర్నేషనల్ |
| గీతాంజలి | — | కాంతి భారతి క్రియేషన్స్ |
| జమీందారుగారి కోడలు | — | విష్ణుప్రియ సినీ కంబైన్స్ |
| రూపీస్రాణి | — | కౌబాయ్ ఫిలింస్ |
| కన్నెపిల్లల వేట | — | జి.యస్.యం. ఎంటర్‌ప్రైజెస్ |
| కిలుగుర్రం | — | యం.ఆర్.ఎ. ప్రొడక్షన్స్ |
| మీనాక్షి | — | శర్వాణి ప్రొడక్షన్స్ |
| నిత్య పెళ్ళికొడుకు | — | లతా ఎంటర్‌ప్రైజెస్ |
| రాధిక | — | జయకృష్ణా పిక్చర్స్ |
| వెన్నెల్లో ఆడపిల్ల | — | కాంతి భారతి క్రియేషన్స్ |
| యవ్వనం వస్తోంది జాగ్రత్త | — | రాధాదేవి ఆర్ట్స్ |

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name

Address

City, State, Zip

Phone

My travel agent is

**The Festival of India is coming to the USA in 1985-1986**

**एअर-इंडिया AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

## 'తెలుగు కళా సమితి' న్యూ జెర్సీ ఆధ్వర్యాన 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రిక నిర్వహిస్తున్న 1985 ఉగాది మినీకథల పోటీ ఫలితాలు

అమెరికాలో నివసిస్తున్న తెలుగువారు తమ మాతృభాషమీద ప్రేమతో తెలుగు రచయితలు, రచయిత్రులపై అభిమానంతో వారిని ప్రోత్సహించడానికి "ఆంధ్రజ్యోతి" సచిత్ర వార పత్రికద్వారా మినీ కథల పోటీని నిర్వహిస్తున్న విషయం ఎల్ల రెరిగినదే. తెలుగు కళా సమితి, న్యూ జెర్సీ ఆధ్వర్యాన వెలువడే హోమ్ మాగజైన్ "తెలుగు జ్యోతి"లో ఈ బహుమతి పొందిన 12 కథలూ నెలకు ఒక కథ చొప్పున 12 మాసాలు అక్కడ పునర్ముద్రిత మవుతాయి.

"ఆంధ్రజ్యోతి" సచిత్ర వారపత్రికలో ఒక్కొక్క కథకి రు. 250/- చొప్పున బహుమతులు గెలుచుకున్న 12 కథలూ వరుసగా ప్రకటించిన అనంతరం. న్యూజెర్సీ నుంచి వెలువడే "తెలుగు జ్యోతి" పత్రికలో మాసం మాసం ఒక కథ చొప్పున పునర్ముద్రిత మవుతాయి.

### రు. 250/— చొప్పున బహుమతి పొందిన 12 కథల జాబితా

1. మొగలి పొత్తి —శ్రీమతి ఆదిమధ్యం రమణమ్మ, విశాఖపట్నం
2. మొదటి చూపు —శ్రీ కుందుర్తి రవీంద్రనాథ్, బొంబాయి
3. యాన్ ఇండియన్ స్టోరీ —శ్రీ పులిపాక శ్రీరామచంద్రమూర్తి, విజయనగరం
4. బుట్టబొమ్మలు —శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తి, ఒంగోలు
5. బాలవాక్కు —శ్రీఉదయిని, హైదరాబాద్
6. తప్పెవరిది ? —శ్రీ బందరు దుర్గాప్రసాద్, కవిటి
7. గొప్ప మనసు —కుమారి ఎ. రంగ, విశాఖపట్నం
8. మల్లెపూలు —శ్రీ బోయి జంగయ్య, నల్లగొండ
9. లాజిక్ —శ్రీమతి పుష్పా త్రినాథ్, ఖరగ్‌పూర్
10. తెగింపు —'కనకవల్లి', హైదరాబాద్
11. దొంగలు —'కేసరి', విశాఖపట్నం
12. ముష్టిఘాతం —ఎస్. ఎ. రవూఫ్, కాకినాడ

### కన్సొలేషన్ బహుమతి రు. 100/— పొందిన ఆరు మినీ కథలు

1. స్వేచ్ఛ— శ్రీ దీర్ఘాసి విజయభాస్కర్, చింతపల్లి
2. సాంప్రదాయం— శ్రీ ముళ్ళపూడి శేషకుమార్ & శ్రీ ఆర్.బి.యస్. ప్రసాద్, హైదరాబాద్
3. ఎంతెంత దూరం?— శ్రీ శంకరమంచి పార్థసారథి, హైదరాబాద్
4. అద్దం— శ్రీ శివల జగన్నాథరావు, విశాఖపట్నం
5. గతి— శ్రీ గుడిమెట్ల గోపాలకృష్ణ, విశాఖపట్నం
6. 'కరణం' పోటు— శ్రీ ఎన్. తారకరామారావు, విజయవాడ

తెలుగు కళా సమితి, న్యూజెర్సీవారి మినీ కథల పోటీకి 560 కథలు పరిశీలనకు వచ్చాయి. లబ్ధ ప్రతిష్ఠుల నుంచి కొత్త రచయితల వరకు ఎంతో వుత్సాహంతో పాల్గొని యీ పోటీని జయప్రదం చేసినవారందరికీ మా ధన్యవాదాలు. ఉగాది శుభాకాంక్షలు.

—ఎడిటర్

జూన్ నెల సంచిక నుండి పై కథలను ప్రచురిస్తాము. కథలకే గాక వ్యంగ్య చిత్రముల పోటీలను కూడా నిర్వర్తింప వలయునని సమాలోచనములు జరుగుచున్నవి. ఈ పోటీలలో ఎవరూ పాల్గొనవచ్చును. మీ పరిచయస్తులకు ఈ విషయములు చెప్పి ప్రోత్సహించండి

—— కి. ర.

మా మనవి :

జనవరి 1984 నుండి నిరాటంకముగా వెలువడు తున్నది మా తెలుగు జ్యోతి పత్రిక. క్రొత్త క్రొత్త శీర్షికలల్లో, బాల బాలికలకు, యువతరమునకు, పెద్దలకు అందరికీ నచ్చేరీతిగా తయారు చేయవలయునని మా ప్రయత్నము. ఇందులో కృతకృత్యులమయ్యామో మీరే తెలపాలి. ఇంకా ఎన్నో క్రొత్త విశేషములను, క్రొంగొత్త రీతులలో ఈ జ్యోతిని ప్రజ్వలింప చేయాలని వుంది. ఈ దేశములో ఏ కార్యము తలపెట్టినా ద్రవ్యము సమకూర్చక పోతే లాభముండదు. ఆంధ్ర దేశములో శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారు, ఆంధ్రజ్యోతి అధికారవర్గము వారు, శ్రీ కె.వి. గోవిందరావుగారు WISDOM యజమానులు స్వలాభాపేక్ష లేకుండా మనకెంతో సహాయం చేస్తున్నారు. అలాగే యిక్కడ కూడా మన సభ్యులు సహాయం చేస్తున్నారు. శ్రమదానములో ఏ విధమయిన యిబ్బంది లేదు. జ్యోతి లా క్రొత్త వెలుగులు చిందించటానికి తయారుగా వున్నాం. ఎటొచ్చీ ఈ పత్రిక ముద్రణ, రవాణా తదితర ఖర్చులకయి పాఠకుల సహాయం ఎంతో అవసరం. $15 ఇచ్చి సమితిలో సభ్యత్వం స్వీకరిస్తే, ఈ పత్రిక మీకు ఉచితంగా పంపించబడుతుంది. $100 యావజ్జీవ సభ్యత్వము. మీరు మీ పరిచయస్తులకు ఈ పత్రిక చూపించి సభ్యులుగా చేర్పించండి. మీ సలహాలను చెప్పండి. మీ ప్రాంతపు ప్రకటనదారులను సంప్రదించి ప్రకటనలను పంపండి. ఈ పత్రిక మీ పత్రికే. దీన్ని పోషించి, సంరక్షించే భారము కూడా మీదే. మూడవ పేజీలోని సభ్యత్వపు దరఖాస్తును నింపి పంపండి. కాపీలను చేసి మీ స్నేహితులకందించండి. ఆలసించకండి. అలక్ష్యం చేయకండి.

PARTICIPATE & BE ACTIVE.

—— కిదాంబి రఘునాథ్ —

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE